కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 8096660656



సంపుటి :02, సంచిక : 363 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఏప్రిల్ 11, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




● సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ ● విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం ● యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్ ● ఆలోచన చేస్తున్నామన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి



**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం వర్షం బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కూడా కురిసింది. అయితే భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడ్డాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో ఓ కళాశాల విద్యార్థి పిడుగుపాటు-కు మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి

వివరాలు 2లో

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్)ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా అన్నారు. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలన్నారు. యంగ్ ఇండియా మా బ్రాండ్ అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం అన్నారు. నిపుణులతో చర్చించాం అని, ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం అన్నారు. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో 29 వేల

వివరాలు 2లో

# కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం..

- భారీగా ఆస్తి నష్టం



**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం తెల్లవారుజామున కాపర్ రీసైక్లింగ్ యూనిట్‌లో అగ్ని ప్రమాదం సంభవించగా.. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం

వివరాలు 2లో

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....

# కక్ష సాధింపులు

- నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్



**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నా లేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించ కుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని

వివరాలు 2లో

# మహాత్మా జ్యోతి రావు పూలే స్పూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపు మాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నత మైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన

వివరాలు 2లో



## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా

# బిజెపిదే అధికారం

- రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ లో బీజేపీ అధికారం రావడం అనేది తమ

వివరాలు 2లో

## తెలంగాణ పల్లెలకు చేరువగా

# ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధార్ బాబు వెల్లడి



## మరో మూడ్రోజుల పాటు

# ఉరుములతో వర్షం

- ☛హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- ☛అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన



**హైదరాబాద్,10(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు

వివరాలు 2లో

# నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

- సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్కులో రూ.102 కోట్లతో ఏర్పాటు



**సిరిసిల్ల,ఏప్రిల్10(తెలుగు వెలుగు):** సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్క్ లో రూ.102 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక దుస్తుల పరిశ్రమను వ్యవసాయ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబులు శుక్రవారం ప్రారంభిస్తారు. పారంభ కార్యక్రమం ఏర్పాట్ల గురించి గురువారం సచివాలయంలో ఆ శాఖ

వివరాలు 2లో

## తెలంగాణలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చెందిన సంతోష్ కాలేజీకి వెళ్లి వస్తుండగా.. భారీ వర్షం పడటం తో చెట్టు– కిందకు వెళ్లాడు. చెట్టు– కింద ఉన్న సమయంలో పిడుగుపడి సంతోష్ మృతి చెందాడు. మరోవైపు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరులో చిన్న రాములు అనే వ్యక్తి పిడుగుపాటు–కు మృతి చెందాడు. పొలంలో గొర్రెలు కాస్తుండగా.. పిడుగుపడటంతో రాములు మరణించాడు.

## కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బ ంది మూడు ఫైర్ ఇంజిన్లు, 10 వాటర్ ట్యాంకులతో మంట లను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ.కోటి విలువైన కాపర్ తుక్కు దహనమైంది. అంతేకాక.. ఈ ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న 'డాకన్ సీ' అనే కంపెనీలో రూ.కోటి విలువైన ముడి సరుకు, యంత్ర సామాగ్రి దెబ్బతిన్నాయి.

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.... కక్షసాధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ద దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మావోయిస్టుల చర్యలను సహించం

### - ములుగు ఎస్పీ ఘాటు హెచ్చరిక

**ములుగు,ఏప్రిల్10(తెలుగు వెలుగు):** ప్రజల్లో భయం కలిగించే ప్రయత్నాల్లో భాగంగా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్న మావోయిస్టులకు జిల్లా ఎస్పీ ఘాటు హెచ్చరిక చేశారు. సరైన మార్గం కాదని స్పష్టం చేశారు. ములుగు జిల్లా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు బాంబులు పెట్టినట్టు– మంగళవారం ఓ లేఖ ద్వారా ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లేఖపై ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ స్పందించారు. అడవుల్లో నివసిస్తూ తమ జీవనోపాధిని సాగిస్తున్న ఆదివాసీలపై ఈ విధమైన బెదిరింపులు న్యాయసమ్మతం కావని ఎస్పీ చెప్పారు. అడవి ఉత్పత్తులపై ఆధారపడే ఆదివాసుల జీవనశైలి కాపాడాల్సిన అవసరం ఉందని, బాంబుల పేరిట వారిని భయభ్రాంతులకు గురిచేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు– తెలిపారు. ఇలాంటి చర్యలు కేవలం వారి జీవనోపాధినే కాదు, సమాజ శాంతియుత వాతావరణాన్నీ ప్రభావితం చేస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. మావోయిస్టుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం ప్రజలకెందుకోదని, ములుగు పోలీసులు ప్రజలకీ పూర్తి భద్రత కల్పించే బాధ్యత తీసుకుంటారని హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేసినట్టు వెల్లడించిన ఎస్పీ, మావోయిస్టులకు సహకరించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబోతున్నామని హెచ్చరించారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఆదివాసుల సంక్షేమం కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తారని, వారి హక్కులు, భద్రతను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని ఎస్పీ శబరీష్ తెలిపారు.

## వ్యభిచార గృహాలతో సంబంధం

### - భారత సంతతి సిఇవో అరెస్ట్

**వాషింగ్టన్,10(తెలుగు వెలుగు):** అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అనురాగ్ బాజ్‌పాయ్ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందో ళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించ డంతో పాటు– న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ– ఆఫ్ మిస్సోరి–కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారన్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం అన్నారు. 5 సం.ల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉందన్నారు. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారన్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదన్నారు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం అన్నారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉందన్నారు. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్ అన్నారు. పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం అన్నారు. వైఐఎస్ యూ తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలు పెట్టుకున్నాం అన్నారు. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం అన్నారు. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం అన్నారు. ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం అన్నారు. పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలన్నారు. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా అన్నారు. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా అన్నారు. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండని, అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు తెలిపారు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండని అన్నారు. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం అన్నారు. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు, మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండని ముఖ్య మంత్రి చెప్పారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కరప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు– ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు– ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు– వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040–2111–1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ– కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.



## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళు న్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్10(తెలుగు వెలుగు):** ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు– చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ప్రభుత్వం ఇఃూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## నేడు దుస్తుల పరిశ్రమను ప్రారంభించనున్న మంత్రులు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులతో మంత్రులు సమీక్ష జరిపారు.అంతంత మాత్రం ఆదాయంతో ఇబ్బంది పడుతున్న బీడీలు చుట్టే మహిళలు, పద్మశాలి సామాజిక వర్గం వారికి కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా బెంగళూరుకు చెందిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ రూ.40 కోట్లతో యంత్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ రూపొం చిన దుస్తులను 'టెక్స్ పోర్ట్' వంద శాతం ఎగుమతి చేస్తుందన్నారు. ఏటా రూ.300 కోట్ల విలువైన దుస్తులను టామీ హిల్ఫిగర్, రాబర్ట్ గ్రాహం, వ్యాన్స్, మైఖేల్ కోర్స్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరఫరా చేస్తుందన్నారు. ఏటా 70 లక్షల పీస్ లు తయారు అవుతాయన్నారు. ప్రస్తుతం వెయ్యి కుట్టు మిషన్లను ఏర్పాటు చేసి రెండు షిఫ్టుల్లో 1600 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తారన్నారు. మరో 3 ఏళ్లలో ఇంకో 2000 కి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు ఉద్యోగాలు పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేస్తారన్నారు. 1.73 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీజీఐఐసీ బిల్ట్ టు సూట్ యూనిట్ ను నిర్మించిందన్నారు. దీనికి రూ.62 కోట్ల వ్యయం అయ్యిందన్నారు.



# మియాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభాకి సంబందించి గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్లో మాజీ కార్పొరేటర్ రంగా రావు అదేక్షతన జరిగిన బీ.ఆర్.ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు.కార్పొరేటర్ రోజా దేవి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, సుబ్బారాజు, రవి యాదవ్, హరీష్ రావు, పెద్ద భాస్కర్ రావు, సంతోష్ రావు, రాములు గౌడ్, లక్ష్మణ్, జగదీష్, సమ్మాద్, కాజ, నాగభూషణం, శంకర్ గౌడ్, రాము, శ్రీను, రాజు, మునేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గౌస్ బాషా అనారోగ్యంతో మృతి....

**- పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ వాస్తవ్యులు గౌస్ ఖాన్ పాష గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తో గురువారం ఉదయం అకాల మరణం చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గౌస్ ఖాన్ పాష ఇంటికి వెళ్లి వారి మృతి పట్ల సంతపం తెలియజేస్తూ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పారిదర్శకంగా ప్రజలకు సేవలను అందించండి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**- నూతన ఎమ్మార్వోకు సన్మానం**

**గుమ్మడిదల:** మండల ప్రజలకు పారిదర్శకంగా సేవలను అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. ఇటీవల గుమ్మడిదల మండలంలో నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన పరమేశం ను గురువారం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పార్ట్ నాయకులు తన ట్రస్ట్ సభ్యులతో కలిసి కలిసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు.. పారిదర్శకంగా సేవలను అందించాలని కోరారు.వీరితో పాటుగా నల్లవల్లి మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్,సూర్యనారాయణ, దాసరిఆంజనేయులు చిరుమానిశ్రీనివాస్ నల్తూరి యాదగిరి,మధు,మ్యకల రవీందర్,కొత్త కృష్ణ, పాల్గొన్నారు.



# గడువు ఇచ్చినందుకు ధన్యవాదాలు

- **షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన రియల్టర్స్**





**షాద్ నగర్:** ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుందనీ దీనివల్ల మరికొంత సమయం లబ్ధిదారులకు దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రియాల్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రియాల్టర్లు కలుసుకొని ఆయనను శాలువాతో సన్మానించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు గత నెల 31తో ముగిసిందనీ దీంతో ఏప్రిల్? 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మరో నెల రోజుల పాటు 25 శాతం రిబేట్? వర్తించనుందనీ ప్రభుత్వం దురదృష్టం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని గడువు పొడిగించడం లబ్ధి చేకూరడం మంచి విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, మహమ్మద్ అజమాత్, ఖాలేద్ ఖాన్, దాస రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీను, దర్శన్, యాదగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంగంపేట సీతారాముల రథోత్సవం

- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, బాల్రెడ్డి , వెంకటేశం గౌడ్**
- **హాజరైన ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు**



**జిన్నారం:** జిన్నారం మండలానికి చెందిన మంగంపేట గ్రామంలో గురువారం తెల్లవారుజామున సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ రథోత్సవంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి జిన్నారం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు ఆలయ ప్రాంగణాన్ని శోభాయమానంగా అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీరాముడి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్, దేవాలయ కమిటీ అధ్యక్షులు గణేష్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు,డైరెక్టర్ మోహన్, కృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, అది రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్,మంగంపేట గ్రామం అధ్యక్షులు వెంకటేష్, మల్లేశం,కదీర్, నాగరాజు, రవి, శ్రీకాంత్, రతన్, కుమార్, నాగరాజు,నవీన్ శ్రీశైలం, బిక్షపతి,ఉమ్మడి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ శక్తికి మించి వైద్యం చేయొద్దు

- **ప్రజల్లో మీపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవద్దు**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **ధన్వంతరి గ్రామీణ వైద్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే**






**షాద్ నగర్:** ధన్వంతరి గ్రామీణ వైద్యులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పోగొట్టుకోవద్దని, శక్తికి మించి వైద్యం చేసి అభాసుపాలు కావద్దని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్ నగర్ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘం భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్ఎంపి వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... అర్ంపిలు ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి వైద్యం చేయవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వైద్యం చేస్తున్న అర్ంపిలపై గ్రామాల్లో మంచి నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని పరిధి దాటి వైద్యం చేసి పోగొట్టుకోవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ప్రభుత్వ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని కోరారు. కానీ డబ్బులకు ఆశపడి రిస్క్ తో కూడిన వైద్యం మాత్రం అందించవద్దని తెలిపారు. గతంలో జరిగిన ఉదంతాలు పునరావృతం కాకుండా జాగ్రత పడాలని కోరారు. అతి త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వైద్యులతో ధన్వంతరి గ్రామీణ వైద్యుల బృందంతో ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ధన్వంతరి గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ అధికారులు, డిఎం అండ్ హెచ్ఓల యొక్క ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈసారి ఇలాంటి సంఘటనలు ఏవైనా జరిగితే ప్రభుత్వం తన పని తాను చేసుకోపోతుందని ఇక చట్టాలు కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షులు సిద్ధాపూర్ రాజు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# సీతారాముల రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్





**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న సీతారాముల రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్ గార్లు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలందరూ ఏకమై కన్నుల పండుగ ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమం అభినందనీయమని మాజీ ఎంపీపీ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్.వైస్ ఎంపీపీ గంగు రమేష్ గార్లకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఆ సీతారాముల కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు సభ్యులు నాయకులు యువకులు మంగంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- **షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్**





**షాద్ నగర్ :** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ నినాదాలు ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకువెళ్లాలని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిపరేషన్ మీటింగ్ హాజరయ్యారు,"జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కొత్తూర్ మండలం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కమిటీ సభ్యులుగా అగ్గనూర్ విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, జంగారి రవి నియమించారు. నేతలు రఘు నాయక్,అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,నృసత్ బేగం,జనార్దన్ రెడ్డి,దేవేందర్ ముదిరాజ్,రవి నాయక్, రాందాస్ నాయక్,మహబూబ్,మహిపాల్ రెడ్డి,చందు రెడ్డి, యాదయ్య,చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఈ అవార్డు ఫంక్షన్స్‌కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరి పాల్గొని విజయవంతం చేయాలి



బీసీల ఆరాధ్య దైవం బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జ్ఞాపకార్థం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అవార్డుల ఫంక్షన్ కు రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారు మరియు మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ గారిని ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్. వీ పీ సింగ్ ప్రభుత్వం బీసీలకు సామాజిక న్యాయం చేయాలని బిందెశ్వర ప్రసాద్ మండల్ గారిని బీసీ కమిషన్ చైర్మన్ గా ఏర్పాటు చేసి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కోరింది బిందెశ్వర్ ప్రసాద్ చైర్మన్గా బీసీల అభివృద్ధి కొరకు పేదరిక నిర్మూలన లో భాగంగా 40 సిఫార్సులను బీ.పి. మండల్ గారు వి పీ సింగ్ ప్రభుత్వానికి రాతపూర్వకంగా సమర్పించడం జరిగింది. అందులో భాగంగా బీసీలకు 27% రిజర్వేషన్ విద్యా ఉద్యోగం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. బీసీల కొరకు ఆహర్నిషకాలం పాటుపడి బీహార్ ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేసి అంబేద్కర్ మహాత్మ పూలే తో చేరిన బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జ్ఞాపకార్థం తేదీ 13 ఏప్రిల్ 2025 న ఆదివారం ఉదయం 9 గంటలకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అవార్డుల ఫంక్షన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ పెద్దలను ముఖ్య నాయకులను చాలా వరకు ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ మరియు రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారిని గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగింది.అంజన్ కుమార్ యాదవ్ గారు అనిల్ కుమార్ యాదవ్ గారు కూడా మర్యాదపూర్వకంగా ఆహ్వానాన్ని మన్నించి మేము తప్పక వస్తామని సమావేశం మరియు అవార్డు ఫంక్షన్ ని విజయవ ఠంగా చేయుటకు సహాయ సహకారాలు అందిస్తామని బేరీ రామచంద్ర యాదవ్ గారికి తెలపడం జరిగింది. బేరీ రామచంద్ర యాదవ్ ఈ సందర్భంను పురస్కరించుకుని అనిల్ కుమార్ గారిని అంజన్ కుమార్ గారిని మీరు మీతో పాటు అభిమానులను కార్యకర్తలను నాయకులను తీసుకొని వచ్చి అవార్డ్స్ ఫంక్షన్స్ సమావేశం విజయవంతం చేయాలని కోరడం జరిగింది మొట్టమొదటిసారి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ రాష్ట్రంలో బషీర్బాగ్ క్లబ్లో ఏర్పాటు చేయడం ముఖ్యమైన విశేషం ఈ అవార్డు ఫంక్షన్స్ కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరి పాల్గొని విజయవంతం చేయాలని రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది ఇందులో శ్రీ అంజన్ కుమార్ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మధు యాదవ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్ యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ హరికృష్ణ పాల్గొని పెద్దలను ఆహ్వానించడం జరిగింది.

# జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!










**తెలుగు-వెలుగు ప్రతినిధి:చేర్యాల:** ఈ రోజు డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప రెడ్డి గారి ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, కొమురవెల్లి మండలం రామ్ సాగర్ , కిష్టంపేట గ్రామ పాదయాత్రలో భాగంగా జరిగిన జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమం.గ్రామంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ల చిత్రపటాలను మరియు రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామాల్లో వాడవాడల పర్యటించారు.గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి కొమురవెల్లి మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ,భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ గారు చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను చాటి చెప్పేందుకు ప్రజలంతా రజ్యాంగాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గారి శాంతి సందేశం అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా సమాయత్తం అయ్యేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ నీ నడిపిస్తున్న కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని యిలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలనీ జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కొమురవెల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి తదనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమలో Co-Ordinator సుంకని శ్రీనివాస్ రెడ్డి సహా కోఆర్డినేటర్ బాలరాజు మండల కార్యవర్గ సభ్యులు నాయకులు మాజీ సర్పంచ్లు ,ఎంపీటీసీలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకు లు, పార్టీ అనుబంధ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, ప్రజలు , కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సన్న బియ్యం ఒక వరం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**తెలుగు వెలుగు ఏప్రిల్ 10శంకర్ పల్లి:** నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, గురువారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డు లేక నిరుపేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, అలాగే ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్క నిరుపేదకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసేటి చంద్రమోహన్, మార్కెట్లో మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, తాసిల్దార్ సురేందర్, డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, లక్ష్మమ్మరాంరెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



# శ్రీశ్రీ నగర్‌లో పర్యటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి బస్తీ బాట, బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ బస్తీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటించారు. బస్తీ బాట సందర్భంగా శ్రీ శ్రీ నగర్ కు విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు నీ బస్తివాసులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బస్తీలో ఉన్న హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావుడివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. బస్తీలో ఉన్న రేషన్ షాప్ ఆహార ధాన్యాల పంపిణీ కేంద్రంని సందర్శించి అక్కడకి వచ్చిన ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వస్తున్న సన్న బియ్యం పంపిణీ చేశారు. జనవరి 1, 2024 నుండి ఐదు సంవత్సరాల పాటు అంత్యోదయ అన్న యోజన 81.35 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని నెలకు ఒక్కొక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వస్తున్నాయని దీనికోసం కేంద్ర ప్రభుత్వం భరించే వార్షిక ఆహార సబ్సిడీ సుమారు రూ. 2.13 లక్షల కోట్లు, రాబోయే ఐదు సంవత్సరాలలో ఉచితంగా బియ్యం మరియు ఇతర ఆహార ధాన్యాలు ప్రజలకు అందిస్తూ మొత్తం రూ. 11.80 లక్షల కోట్ల వరకు సబ్సిడీ భారాన్ని ప్రజలకోసం భరిస్తుందని తెలియజేశారు, మరియు బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం, వాణి నాయుడు, నాగరాజు, అనిల్ ,విజయ్, రాజు, రమేష్, ప్రసాద్ బస్తీ వాసలు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌పై ప్రజాభిప్రాయ స్వీకరణ ఇప్పుడా?

- ప్రభుత్వంపై మండిపడుతున్న గుమ్మడిదల రైతు జేఏసీ నేతలు
- 65వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష
- నిరసనలో పరిశ్రమల ఉద్యోగుల సంఘీభావం



**గుమ్మడిదల:** ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి ముందుగానే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వంపై గుమ్మడిదల మండల రైతు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదించిన 152 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 65వ రోజుకు చేరాయి.ఈ నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. “ఇది కేవలం గ్రామస్తుల సమస్య కాదని, సమీప ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిర్ణయం. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా, ఎలాంటి ప్రజాభిప్రాయం స్వీకరించకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇప్పుడు నిరసనలు ఊపందుకున్న తర్వాత ప్రజాభిప్రాయ స్వీకరణ చేపడతారా అని ప్రశ్నించారు? ఇది కాదే సరైన కాదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అలాగే, ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని అన్నారు. ప్రజల స్పష్టమైన వ్యతిరేకతను 7 రోజుల్లో వేల సంఖ్యలో డాక్యుమెంటెడ్‌గా సమర్పిస్తాము. ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం,” అని హెచ్చరించారు.రైతు జేఏసీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు చిమ్ములనరసింహారెడ్డి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభి శెట్టి రాజశేఖర్, దోమడుగు బాల్రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి,ఐలేష్, హుసేన్,మంద భాస్కర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, వాసుదేవరెడ్డి, జయపాల్ రెడ్డి,బాల్ రెడ్డి,సూర్యనారాయణ, కరుణాకర్, సంజీవరెడ్డి,ఉదయ్ కుమార్, యాదిరెడ్డి, తుడుంరవి,పరిశ్రమ ఉద్యోగులు మండల రైతు జేఏసీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో ఘనంగా 15వ వార్షికోత్సవ ఉత్సవాలు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలను ఉత్సవ లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు పెడదోరణ తో పోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుతుబులాపూర్ నాయకులు వినోద్ జాదవ్, వెంకటేష్, నరసింహులు గౌడ్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చేర్మైన్ కుర్మా వెంకటేష్ గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**తెలుగు వెలుగు ఏప్రిల్ 10:** గురువారం శంకరపల్లి మండలంలోని మిర్జాగూడ గ్రామంలో శంకర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, మిర్జగూడ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు లింగ ముదిరాజ్, రాయదుర్గం సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, శంకర్పల్లి మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ రంగయ్య గారి శ్రీనివాస్, మిర్జాగూడ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి: డిప్యూటీ తహసిల్దార్ ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పంచాయతీ కార్యదర్శులు సకాలంలో చర్యలు తీసుకోవాలని, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు మధ్యాహ్నం ఎండలో తిరగకుండా డప్పు వేయించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి అన్నారు.గురువారం పెద పూడి మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డిప్యూటీ ఎంపీడీవో ఎం ఎస్ ఎన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. సంపర మేము,అచ్యుత్రయపురం, వేంద్ర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గంగాధరంతో కలిసి తగు ప్రణాళిక చేసుకోవాలని ఎం ఎస్ ఎన్ రెడ్డి సూచించారు. అదేవిధంగా రాజ్యాంగబద్ధమైన గ్రామసభలు ఈ నెల 15వ తేదీ నుండి షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో ఉదయం సాయంకాలం జరపబడునని గ్రామ సభల్లో అధిక సంఖ్యలో ప్రజల పాల్గొని గ్రామాల యొక్క ముఖ్య అవసరాలు ప్రస్తావించాలని ప్రజలు గ్రామ సభకు ఎక్కువ మంది హాజరయ్యేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగేంద్ర, మన్యం శ్రీనివాసరావు, భోగరాజు ప్రసన్నాంజనేయ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# గోల్ హనుమాన్,కాశిభాగ్ ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు

**కోరుట్ల ఏప్రిల్ 10:** శనివారం రోజున హనుమాన్ జ యంతి పండుగ పురస్కరించుకొని గోల్ హనుమాన్ మందిరం పరిసరాల్లో మరియు కాశి బాగ్ హను మాన్ టెంపుల్ పరిసరాల్లో పారిశు ద్ధ్య పనులను మున్సిపల్ కమిష నర్ టి.మోహన్ పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ హను మాన్ జయంతి రోజున పట్టణంలోని అన్ని హనుమాన్ ఆలయ ప రిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని అన్న ప్రసాదం జరిగే ఆలయాల్లో వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు పో యవలెనని ఆలయ పరిసరాల్లో బ్లీ చింగ్ పౌడర్ చల్లాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆ దేశించడం జరిగిందని తెలిపినారు. ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,నిజాం, అ శోక్,వీ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పోషణ్ అభియాన్‌లో బాగంగా రక్త హీనతపై అవగాహన

**- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి సూపర్ వైజర్ ప్రతిభ**



**కోరుట్ల ఏప్రిల్ 10:**కాశిబాగ్ అంగన్వాడి సెంటర్లో రక్త హీనత పై గర్భిణీలకు బాలింతల కు కిషోర బాలి కలకు అవగాహన కల్పించారు.ఆరు సం వత్సరాల పిల్లలకు సూచీ శుభ్రత రక్త హీ నత పై అవగాహన కల్పించారు.ఈ సం దర్భంగా సూపర్ వైజర్ ప్రతిభ మాట్లా డుతూ గర్భిణీలు ఆకు కూరలు పాలు బె ల్లం తినడం వలన రక్త హీనత ను తగ్గిం చుకోవచ్చు అంతే కాక శిశు వుల్లో ఇన్ఫె క్షన్ ను నివారించవచ్చు చేతులు కడ గటం పై తల్లులకు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అను రాధ,సంగీత,గర్భిణీలు,బాలింతలు ఆ యా స్వరూప,తదితరులు పాల్గొన్నా రు.

# బార్ కౌన్సిల్ అద్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**కోరుట్ల ఏప్రిల్ 20:** హిందూసేన పాతబస్తీ యూత్ ఆ ధ్వర్యంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గా,ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన కంతి మోహనరెడ్డి,పసునూరి శ్రీనివాస్ ల ను ఘనంగా సన్మానించిన హిందూసేన -పా తబస్తీ యూత్ సభ్యులు. బండా రి శ్రీకాంత్,తునికి ఆనంద్, తి ప్పరపు లక్ష్మణ్,యామ రఘు,రాంపెల్లి శ్యామ్,నాంపల్లి అరుణ్,వన్నెల శేశి, ద్యా వనపల్లి కార్తీక్,మ్యాన సతీష్,సోమా సు రేష్,మార్గం సాయి,జిందం సాయి, మం చికట్ల రమేష్ తదితరలు పాల్గొన్నారు

# మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి సన్మానం



**కోరుట్ల ఏప్రిల్ 10:** ఇటీవల మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్ని కైన పసునూరి శ్రీనివాస్ ను మెట్ పల్లి పట్టణం దుబ్బ వాడకి చెందిన 21 వార్డు సంఘం ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పద్మశాలి సమాజానికి చెందిన న్యా యవాది శ్రీనివాస్ న్యాయవాదుల సం ఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావ డం మాకెంతో గర్వంగా ఉందన్నారు.సంఘం అధ్యక్షులు భీ మానతి సత్యనారాయణ నాయకులు అందే ఉదయ్ కుమార్,చిలుక లక్ష్మణ్, పోతు రామ్ దాస్,భీమానతి ప్రకాష్, చం ద్రకాంత్,బాస రవి,బి. స త్యం, తిరున గరి కిషోర్,చాడ సురే ష్ తదితరులు పా ల్గొన్నారు.

# నేడు ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్సీ అవార్డు-25



**హైదరాబాద్, ఏప్రిల్ 10 :** గత 50 ఏళ్లు గా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పి ల్లల చదువులు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అభివృద్ధి చెందాలని ఉద్యమాలు చేస్తూ అనేక విషయాలు అనేక విజయాలు సాధిస్తున్న ఆర్.కృష్ణయ్య సేవలకు గాను ఈ సంవత్సరం మాత్మ జ్యోతి రావు పూలే అవార్డు-25 తో పాటు రూ.1 లక్ష నగదును ప్రధానం చేస్తున్నట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని విద్యానగర్లోని బీసీ భవన్ లో సాయంత్రం 5 గంటలకు ఈ అవార్డు ప్రదానం చేస్తామని తెలిపారు.

# స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలో నెంబర్ వన్‌గా నిలిపాం

**● అభివృద్ధి అంటేనే తెలంగాణ రాష్ట్రం అనే స్థాయిలో ప్రగతి సాధించాం ● కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన జనాలు కెసిఆర్ పాలనను మరువ లేకపోతున్నారు. ● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● వరంగల్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్ చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ● వరంగల్ సభను విజయవంతం చేయాలని పిలుపు ● వాల్ పెయింటింగ్ ప్రచారాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య**

**షాద్ నగర్ :** తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కనులారా చూపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందని, స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ 1 అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ పాలన అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పెయింటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం కెసిఆర్ ది అని గుర్తు చేశారు. రైతు బంధు, రైతు భీమా,



కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేటికీ కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, మరో మారు కెసిఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్ మాజీ కౌన్సిలర్లు కానుగు ఆనంతయ్య, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, చింటూ, బచ్చలి నరసింహా, నాయకులు శ్రవణ్ పట్వారీ, పిల్లి శేఖర్, చెట్ల





నరసింహా, సుధీర్, భిక్షపతి, నందిగామ శ్రీనివాస్, చిన్న యాదగిరి, నరసింహా, గుండు అశోక్, రమేష్, శబ్బీర్, రాములు, పులిజాల నవీన్, అద్నాన్, మెహరాజ్, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గుప్తా, గుడ్డ యాదవ్, నవీన్ దుమ్మని, సంతోష్ నాయక్, సుశాంత్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్ట్‌గా మారెడ్డి నాగేందర్ రెడ్డి ఎంపిక

**● ఉగాది పురస్కారాల్లో భాగంగా ఈఉమ్మడి ఖమ్మం జిల్లాకు దక్కిన గౌరవం ● 12న జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మారెడ్డి నాగేందర్ రెడ్డి....**



**ఖమ్మం: ఏప్రిల్ 10:** తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రకటించిన ఉగాది ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జర్నలిస్టు టీ.వి సి.ఇ.ఓ మారెడ్డి నాగేందర్ రెడ్డి ఎంపికయ్యారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివిధ పత్రికలు, ఛానెళ్లలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లను ఎంపిక చేసారు. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జర్నలిస్టు టీ.వి, సి.ఇ.ఓ మారెడ్డి నాగేందర్ రెడ్డికి అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.మూడు దశాబ్దాల నుంచి వివిధ పత్రికలు,ఛానెళ్లలో పని చేసి తనదైన ముద్ర వేసుకున్న జర్నలిస్టు మారెడ్డి నాగేందర్ రెడ్డి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలో జర్నలిస్ట్ గా సేవలు అందిస్తున్నారు. ఖమ్మం,వరంగల్ ఈనాడు,ఈటివి,ఆంధ్రజ్యోతి,స్టూడియో-న్, జెమిని న్యూస్, ఏపి 24/7 న్యూస్ ఛానల్, హె.చ్.మ్ ఛానల్స్ లో పరిశోధనాత్మక వార్తా కథనాలు అందించారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రతిబింభిస్తూ...ప్రజలను చైతన్య పర్చడమే కాకుండా ప్రజలకు,అధికారులకు మధ్య వారధిగా నిలిచాడు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అవార్డును కైవసం చేసుకున్న జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డికి వివిధ వర్గాల ప్రజలు, జర్నలిస్టు సోదరులు అభినందనలు తెలిపారు.ఈ నెల 12 వ తేదీన సుప్రీం కోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ చేతుల మీదుగా తెలుగు జర్నలిస్టు టీ.వి సి.ఇ.ఓ మారెడ్డి నాగేందర్ రెడ్డి అవార్డు అందుకోనున్నారు.

# విగ్రహా ప్రతిష్ట కోసం రూ.3,50,000/- విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే

**● వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమలేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు 3,50,000/- రూపాయలు విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి:** వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కాళికాంబ దేవాలయ కమిటీ సభ్యులకు 3,50,000/- రూపాయలు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమలేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు వార్డు ప్రజలు అందరు కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శరవంద ,రవి యాదవ్,ఎల్ఐసి కృష్ణ,కృష్ణ బాబు,టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్,మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ,ఆర్ బి రవి సాగర్, రఘు యాదవ్, ధర్మేంద్ర,నరేందర్,ఈశ్వర్ గౌడ్,కిరణ్ కుమార్,భాస్కర్,మోహన్ రాజ్,శేఖర్ రెడ్డి,గుణగంటి తిరుపతయ్య గుడి కమిటీ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో పలు నూతన విభాగాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన మెకనైస్డ్ లాండ్రీ, 40 బెడ్స్ వార్డు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, ఎస్.ఎన్.సి.యూ వార్డులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దశల వారీగా అభివృద్ధి పడుతూ ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ,ఔట్ పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని కంటి,దంత వైద్య సేవలు ఇప్పుడు మన ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. అర్థో, టూ డి ఎకో, గర్భిణీ స్త్రీలకు టిఫా లాంటి అధిక ఖర్చులతో కూడిన పరీక్షలను ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచి పేద పేషెంట్లకు సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. డయాలసిస్ తో పాటు చిన్న పిల్లలకు సంబంధించిన పలు రకాల వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ పడుతున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రి సూపరిడెంట్, వైద్యులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధర పెంచి ప్రజలపై భారం వేయొద్దు

**● కల్లెపల్లి అశోక్ సిపిఎం పెద్దపల్లి మండల కార్యదర్శి**

**పెద్దపల్లి:** సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో వంటగ్యాస్ డీజల్ పెట్రోలు ధరల పెంపునకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా పెద్దపల్లి అంబెడ్కర్ విగ్రహం ముందు కట్టెలపోయి పైన చాయ్ చేసి నిరసన తెలియజేశారు. అనంతరం కల్లెపల్లి అశోక్ పెద్దపల్లి సిపిఐఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్లపై రూ.50 పెంచడం దారుణమని విమర్శించారు. దేశ ప్రజలపై పెనుభారం పడుతుందని పేద ప్రజల నుండి దోచి బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతోపాటు, మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలనీ, దీనికోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం,అన్ని రకాల సరుకులు,వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతోపాటు,ఆ సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని తెలిపారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు జి,జ్యోతి,సిపెల్లి రవీందర్,నాయకులు జిల్లాల ప్రశాంత్,మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్,శ్రీనివాస్ రెడ్డి, శివాజి,సందీప్,సూరజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం చూపు ప్రకృతి వ్యవసాయం వైపు

**● ప్రకృతి వ్యవసాయ వనరుల షాపు ఏర్పాటు**



**గాలివీడు ఏప్రిల్ 10:–** గాలివీడు మండలం అరవీడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల షాపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షాపును మండల వ్యవసాయ అధికారి గౌతమి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ షాపులో కషాయాలు, ద్రావణాలు, ఘనజీవామృతం, ద్రవజీవామృతం, బీజామృతం, అలాగే నవధాన్య కిట్స్, మొదలైనవి అమ్మబడును. కిచెన్ గార్డెన్ కు సంబంధించి విత్తనాలు కూడా ఇక్కడ లభిస్తాయి అని తెలియజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన కషాయాలు ద్రావణాలు విత్తనాల కిట్స్ అన్ని రైతుకు అందుబాటులో ఉండే విధంగా ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. కావున మండలానికి సంబంధించిన రైతు సోదరులందరూ కూడా ఇక్కడ దొరికే కషాయాలు ద్రవనాలు నవధాన్య కిట్లు తీసుకొని మీరు పండించే ప్రతి పంట నూటికి నూరు శాతం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ, మండల మోడల్ మేకర్ రామయ్య, అరవీడు యూనిట్ ఇంచార్జ్ యశోదమ్మ, ఐ సి ఆర్ పి, లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**రామాపురం ఏప్రిల్ 10 :** ఆంధ్రప్రదేశ్ లోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025-2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతి లో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది.20.04 .2025 (ఆదివారము) నాడు రాష్ట్రవ్యాప్తముగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా తేది.21.04.2025 నకు మార్చబడినదనీ. కావున ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21.04.2025 న ఉ.10-00 గం.ల నుండి ఉ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరనీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్ సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరనీ ఆమె తెలిపారు

# అపార్ ఐడి ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఉండాలి: జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం



**అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 10:–** అపార్ ఐడి ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఉండాలనీజిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు.పాఠశాల యుడైస్ కు సంబంధించి డ్రాప్ బాక్స్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల పేర్లు డ్రాప్ బాక్స్ లో ఉంచరాదన్నారు. అలా ఉండే విద్యార్థులను తిరిగి చేర్చుకొని వారితో ఫోటో దిగి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. హాజరు పట్టీలోని విద్యార్థుల వివరాలు, ఆన్లైన్లోని విద్యార్థుల వివరాలతో సరిపోవాలన్నారు. హెచ్చుతగ్గులు లేకుండా ఒకే విధంగా ఉండాలన్నారు. హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో ఖాళీలు లేకుండా విద్యార్థులకు సంబంధించిన అన్ని వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున ముందస్తుగా పాఠశాల హ్యాబిటేషన్ పరిధిలోని ఒకటవ తరగతిలో చేరబోయే విద్యార్థుల వివరాలను ఆ గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా సంబంధిత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలుసుకొని నమోదు చేసుకోవాలన్నారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అపార్ ఐడి వచ్చే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం చదివే విద్యార్థులందరూ డ్రాప్ అవుట్స్ కాకుండా 100% పై తరగతులకు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య జిల్లా కోఆర్డినేటర్ జనార్ధన్ , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ద్వారక నాథ రెడ్డిలు



**రామాపురం ఏప్రిల్ 10:–** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, రామాపురం మండలం, సుద్ధమల్ల గ్రామం, చింతలవాండ్లపల్లెలో శ్రీరామచంద్ర సీతా లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ద్వారకనాథరెడ్డి లను మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ సందర్భంగా రామాపురం మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పరుగులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు



**పులివెందుల రూరల్ ఏప్రిల్ 10:–** పులివెందుల పట్టణంలోని కోతి సమాధి సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు అయ్యప్పస్వామి దేవస్థాన నిర్వాహకుడు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున 5గంటల నుండి పంచామృతాభిషేకంతోపాటు తోమాల అలంకరణ, విశేష పూజలు ఉంటాయన్నారు. అలాగే 8గంటల నుండి హెూమాలు నిర్వహించి సాయంత్రం 6గంటలకు భజన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు అయ్యప్పస్వామి దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పిఎండిఎస్ పద్ధతి ద్వారా రైతుకు ఆదాయం, భూసారం

**రామాపురం ఏప్రిల్ 10 :–** ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా రైతులకు భూసారం మరియు పోషక విలువలతో కూడిన ఆహారం పొందవచ్చుననీమోడల్ మేకర్ సదాశివరెడ్డి అన్నారు సదాశివరెడ్డి ఆధ్వర్యంలో రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం కొత్తపల్లిలో సూరం రాఘవరెడ్డి అనే రైతుకు ఒక ఎకరా పొలంలో 30 రకాల విత్తనాలకు బీజామృతం తో విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం భూమిలో వేయించి విత్తనాలను భూమిలో చల్లించడం జరిగినది. ఈ పంట 30 రోజులకు ఆకుకూరలు కోతకు వస్తాయని మరియు40 రోజుల నుంచి 50 రోజులకు పూత దశకు వస్తుంది దీనిని పశువులు మేతగా ఉపయోగించుకోవచ్చుననీ ఈ మేతను పశువులు తినడం వల్ల అన్ని రకాల పోషకాలు పశువులకు అందుతాయి దీనివల్ల పాలు ఎక్కువ ఇస్తాయి పాలల్లో వెన్న శాతం పెరుగుతుంది ఈ పాలు తాగడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు పశువుల మేత అయిపోయిన తర్వాత భూమిలో కలియదునుకోవాలి.



అప్పుడు భూమికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు లభించును భూమిలో సేంద్రీయ కర్బనం మరియు భూసారం పెరుగును తర్వాత పంటకు మొక్కలకు రోగ నిరోధక శక్తి పెరిగి పంట దిగుబడులు పెరుగును ప్రకృతి వ్యవసాయ మండల కార్యకర్తలు సూరం వెంకట రామిరెడ్డి , కేసగాని సుధాకర్ మాట్లాడుతూ రైతుకు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి నాణ్యమైన పంట వచ్చును ఆదాయం పెరుగును అన్ని చెప్పడం జరిగింది కనుక రైతులందరూ పిఎండిఎస్ సాగు విధనము వేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మండల అగ్రికల్చర్ ఏ ఈ ఓ కవిత పకృతి వ్యవసాయ సిబ్బంది సూరం శ్రీదేవి మండల యాంకర్ షోరూం వెంకటరామిరెడ్డి చప్పిడి రమణ ,బంక రమణ,ప్రవాళిక మరియు రైతులు పాల్గొన్నారు

# మండలంలో ప్రతివీధికి సిమెంట్ రోడ్లు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం ఏప్రిల్ 10:** మండలంలో ప్రతివీధికి సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు, అర్హులందరికీ పింఛన్లు, శాశ్వత మంచినీటి సమస్యకు చర్యలు చేపడతామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు గురువారంరామాపురం మండలం భయ్యా రెడ్డిగారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి 16.80 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రామాపురం మండలంలో ప్రతివీధికి సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఈ మండలంలో పలు సమస్యలు ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సహకారంతో మండలాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రామాపురం మండలంలో అన్ని మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డిగారిపల్లె ప్రజలు రామాపురం మండలంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, శాశ్వత మంచినీటి సమస్యకు చర్యలు చేపట్టాలని మంత్రివర్యులను కోరారు. మరియు మండలంలో అర్హులైన వారందరికీ వికలాంగుల పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి రిబ్బన్ కట్ చేసి సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సైడ్ ఎఫెక్ట్ లేనిది హెూమియో వైద్యం

**● ప్రపంచ హెూమియో దినోత్సవం**

**కర్నూలు ఏప్రిల్ 10:–**ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలకు సైడ్ ఎఫెక్ట్ లేనిది హెూమియో వైద్యం అని జిల్లా జడ్జి జి .కబర్ది అన్నారు. గురువారం కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మరియు దయాల్ బాగ్ రాధాస్వామి సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ హెూమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని న్యాయ సేవ సదన్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి .కబర్ది మరియు ఇతర న్యాయాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ హెూమియో వైద్యం ఉత్తమమైనదిగా అభివర్ణించారు. అలాగే ఈరోజు ప్రపంచ హెూమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత హెూమియో శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ భాస్కర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎండ కాలంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు హెూమియో మందులను కార్యక్రమంలో



పాల్గొన్న అందరికీ ఆయన చేతుల మీదుగా అందజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వైద్యాలన్నింట లోకెల్లా హెూమియో వైద్యం చాలా ఉత్తమమైనదని, చిన్నపాటి మందుతోనే తీవ్రమైన వ్యాధులను సైతం నయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన దయల్బాగ్ హెూమియో కమిటీ వారిని ఆయన అభినందించారు. హెూమియో వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులను సైతం హెూమియోలో చిన్నపాటి మందుతోనే నయం చేయవచ్చునని, అలాగే నూరు శాతం సైడ్ ఎఫెక్టు లేని మందు హెూమియో మాత్రమేనని ఆయన అన్నారు.ఈ హెూమియో వైద్యాన్ని మొదటిగా జర్మనీకి చెందినటువంటి వైద్యుడు ఫెడరిక్ క్రిస్టియన్ శామ్యూల్ హనేమాన్ కనుగొన్నారని ఆయన జన్మదినాన్ని ప్రపంచ హెూమియో పతి దినోత్సవంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. తాను ఇటువంటి ఉచిత హెూమియో సేవా కార్యక్రమాలను ఎన్నోసార్లు జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి న్యాయమూర్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కోర్టులకు సంబంధించిన న్యాయమూర్తులు, కర్నూలు బార్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, ఎన్జీవో గంగాధర్ రెడ్డి న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12 , 13 తేదీలలో ఆసర్ల గంగమ్మ జాతర



**గాలివీడు ఏప్రిల్ 10:–** మండల కేంద్రం లోని బలిజపల్లె , నడింపల్లి సరిహద్దు లో గల పవిత్ర కుశావతీ నది ఒడ్డున వెలసిన, శ్రీ ఆసర్ల గంగమ్మ జాతర ఈ నెల 12, 13వ తేదీ లలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, 12 వ తేదీ శనివారం సిద్దుల కూడా నైవేద్యం తో తిరుణాల మహోత్సవానికి అంకురార్పణ చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు అదే రోజు అర్ధరాత్రి విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేసిన చాందిని బండ్ల గ్రామోస్థవం, చెక్కభజన, కోలాటాలు, బాణసంచా, డప్పు వాయిద్యాల మధ్య భక్త సందోహంతో నిండు తిరుణాలగా మారుతుంది. 13వ తేదీ ఆదివారం ఉదయం మహిళలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకోగా చివరి అంకం అనోదిని కథతో తిరుణాల మహెూత్సవం ముగుస్తుంది అని తెలియజేశారు...

# మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కట్టుబడి సురేష్ నియామకం



**ఉరవకొండ ఏప్రిల్ 10:–** అతను మాటకు కట్టుబడి ఉంటాడు. సేవకు కట్టుబడి ఉంటాడు. దేశభక్తి సమాజసేవ కు కట్టుబడి ఉన్న వ్యక్తి. అతని పేరే కట్టుబడి సురేష్. అనంతపురం జిల్లా మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా కట్టుబడి సురేష్ ను నియమిస్తూ ఎం వి బి ఎస్ రాష్ట్ర అధ్యక్ష జనరల్ కార్యదర్శులు కే ప్రభాకర్, జక్కుల శ్రీనివాసరావు లు పంపిన నియామక పత్రంలో తెలిపారు. అంకితభావం అకుంఠిత దీక్ష యువతను ఆకర్షించటంలో సురేష్ దిట్ట. వీటికి తోడు దేశభక్తి భావనలు సామాజిక సేవా దృక్పథాలు కలిగిన వ్యక్తిగా కట్టుబడి సురేష్ కు గుర్తింపు ఉంది. మంచి నాయకత్వ లక్షణాలు, ఆ సంఘం నేతలు ఉపయోగించుకోవాలని ఈ క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా కట్టుబడి సురేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన సంఘం, సంక్షేమ కోసం తూచ తప్పకుండా ఆచరిస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షునిగా నియామకం పట్ల రాష్ట్ర,అధ్యక్ష కార్యదర్శులకు ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# సహ దరఖాస్తు తిరస్కృతి

**● పౌర సమాచార అధికారి కాకపోతే సెక్షన్ 6(3) కింద ఎందుకు బదిలీ కూడదు ● సహ చట్టానికి తూట్లు**



**ఉరవకొండ ఏప్రిల్ 10 : –** విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ రెండు సంస్థకు కళ్ళు లాంటివి. ఆర్టీసీ సంస్థలో పనిచేసే అధికారిపై వచ్చిన అవినీతి అక్రమాలపై రెండుసార్లు సమగ్ర దర్యాప్తు జరిపిన అధికారి చర్యలకు చేష్టలు అడిగారు. ఈ సంఘటనతో ఉద్యోగస్తుల్లో ఇద్దరూ ఇద్దరే అనే భావనలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.. వివరాలు ఇలా ఉన్నాయి. ఉరవకొండ ఏపీఎస్ఆర్టీసీలో ఎస్టీఐ గా పని చేస్తున్న రమణమ్మ pai వచ్చిన అవినీతి అక్రమాల ఆరోపణలపై తీసుకున్న చర్యల ఫలితాలు వెల్లడించాలని మాలపాటి శ్రీనివాసులు సహ చట్టం 2005 ప్రకారం సెక్షన్ 6(1 )కింద సమాచారాన్ని ఆ శాఖ సెక్యూరిటీ మరియు విజిలెన్స్ కడప అధికారికి దరఖాస్తు చేసుకున్నారు.దీనిపై స్పందించిన విజిలెన్స్ అధికారి మన జన ప్రగతి పత్రికల్లో ప్రత్యేకమైన కథనాలను అలాగే సహ దరకాస్తును తిప్పి పంపారు. తాను పౌర సమాచార అధికారి కాదని పేర్కొంటూ సహ దరఖాస్తును తిరస్కరించారు. ఒకవేళ పౌర సమాచార అధికారి కాకపోయినా, కోరిన సమాచారం అధికారి వద్ద లేకపోయినచో సహచ లోని సెక్షన్ 6(3) కింద అందుకు సంబంధించిన అధికారికి బదిలీ చేయాలి. బదిలీ సెక్షన్ 6(3 తెలియక చేశారా లేక కావాలని దురుద్దేశంతో చేశారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.ఉరవకొండ ఎస్టీ ఐ రమణమ్మ పై 90% ఉద్యోగుల్లో వ్యతిరేకత ఉంది. ఆమెపై మొత్తం కార్మికులు ఒకరిద్దరు నాయకులు మినహా అందరూ ఫిర్యాదులు చేసిన సంగతులు తెలిసిందే. ఆ ఫిర్యాదులపై కడప విజిలెన్స్ అధికారి రెండు దఫాలు విచారణ జరిపారు. మరి ఆ విచారణ నివేదిక ఎక్కడుంది? ఎవరు నుంచి పొందాలి? ఎవరు పౌర సమాచార అధికారి? అప్పిలు అధికారి ఎవరు? ఈ విషయాలను వెల్లడించకుండా మొక్కుబడిగా తాను పౌర సమాచార అధికారి కాదంటూ విజిలెన్స్ అధికారి చేతులెత్తేశారు. మరి విజిలెన్స్ అధికారికి సెక్షన్ 6(3 )కింద సంబంధిత పౌర సమాచార అధికారికి బదిలీ చేయాలని విషయం తెలియదా? అధికారి లో పారదర్శకత, జవాబుతారీతనం లోపించింది. అధికారి దరఖాస్తుల తిరస్కరించటంతో ఆయన డొల్లతనాన్ని ప్రదర్శించి సహ చట్టానికి తూట్లు పొడిచారు. గురువింద తన నలుపుని ఎరుగని చందంగా ఎస్ టి ఐ అక్రమాలను విచారించి నివేదికను తన వద్ద ఉంచుకున్నారు.అతని పై సైతం పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు ఉన్నట్లు సమాచారం. దీనితో ఉద్యోగస్తులు ఇద్దరూ ఇద్దరే అని అభివర్ణించారు.

# మాజీ వైస్ ఛాన్సర్ రామకృష్ణారెడ్డి అవినీతి అక్రమాలపై విచారణకు డిమాండ్

**● ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేమన**



**ఉరవకొండ ఏప్రిల్ 10:–** ఎస్.కే.యూమాజీ వైస్ చాన్సలర్ రామ కృష్ణా రెడ్డి అవినీతి, అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలని ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన డిమాండ్ చేస్తూఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగినఅనేక అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఈ సందర్భంగా వేమన మాట్లాడుతూ యూనివర్సిటీ జి.ఓ నెంబర్ 203 కు విరుద్ధంగా జరిగిన అక్రమ రెగ్యులరైజేషన్ పదవులు ఇవ్వడం వారిని రెగ్యులర్ చేసిన విధానాన్ని ఎమ్ యల్ సీ దృష్టికి తెచ్చారు., యూనివర్సిటీ లో జూనియర్ అసిస్టెంట్స్ గా పని చేస్తున్న కొంతమందిని అక్రమార్గంలో జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్ ప్రమోషన్ ఇవ్వడాన్ని ముఖ్యంగా తన సామాజిక వర్గం అంటూ ఒక వ్యక్తికి ఏకంగా గ్రేడ్ వన్ జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్గా అక్రమార్గంలో ఇచ్చిన ప్రమోషన్స్ గురించి మరియు యూనివర్సిటీలో సోషల్ ఎక్స్క్లూసివ్ ఇంక్లూజివ్ నందు అడ్డదారిలో తెచ్చుకున్న తప్పుడు జీవోలు గురించి చర్చించారు. వీటన్నిటిపై ప్రభుత్వం తక్షణమే న్యాయ విచారణ కమిటీ నియమించి గతంలో జరిగిన అక్రమాలన్నిటిని కూడా పరిశీలించి చట్టపరమైన చర్యలు గతంలో పనిచేసిన అధికా రులపై తీసుకునే విధంగా ప్రభుత్వం నుండి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ గారిని డిమాండ్ చేయడం జరిగింది.ఎమ్మెల్సీ స్పందిస్తూ గతంలో జరిగిన అక్రమాలన్నిటిపై తొందరలోనే న్యాయ విచారణ కమిటీ ప్రభుత్వం నుండి నియమిస్తామంటూ భరోసా ఇచ్చినట్లు ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన పేర్కొన్నారు.

# తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గ డబ్లింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

**● కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి ఏప్రిల్ 10:–** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తన నిరంతర ప్రయత్నాలతో మరో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం సాదించారు. తిరుపతి–పాకాల–కాట్పాడి రైలు మార్గాన్ని డబుల్ లైన్‌గా అభివృద్ధి చేయడానికి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం 104 కిలోమీటర్ల పొడవుతో, దాదాపు రూ.1332 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో ఈ లైన్ విస్తరించబడి ఉంది. ఈ లైన్ నిర్మాణంతో తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకి ప్రయాణ సమయం తగ్గి, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. రవాణా సామర్థ్యం తోపాటుగా వ్యయం కూడా తగ్గుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదింపజేయడంలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి విన్నవించడం, రైల్వే శాఖకు సంబంధించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కు కూడా సమస్యను గూర్చి వివరించారు. ఇండియన్ రైల్వే బోర్డు ఛైర్మన్, సిఈఓలతో సమావేశం కావడం ద్వారా ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇవన్నీ కలిపి కేంద్రం నుండి ఆమోదం రాకడానికి కీలకంగా నిలిచాయి. ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# మరమ్మతుకు నోచుకోని బోరు



**ఉరవకొండ ఏప్రిల్ 10:–** ఉరవకొండ పట్టణంలో మాజీ సర్పంచు చిట్టా శ్రీధర్ నివాసముంటున్న ఇంటి ముందర బోరు మరమ్మతుకు నోచుకుంది. అయినప్పటికీ పట్టించుకునే నాథులే కరువయ్యారు. వేసవిలో నీటి ఎద్దడి నెలకొంది. బోరుమరమత్తు లు పట్టించుకునే వారే లేరని విమర్శిస్తున్నారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు తెప్పించిన ఘనత చిట్టా పెద్ద వెంకటస్వామికి దక్కుతుంది. ఆయన ఇమేజ్ ని వాడుకొని ఆయన మనవడు చిట్టా శ్రీధర్ సర్పంచుగా గెలిచారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకంగా ఆయన తీరు మారింది. తన ఇంటి ముందున్న బోరు మరమ్మత్తు చేయించిన పాపాన ఆయన పోలేదు. తర్వాత నర్రా సుజాత కుట్టుమిషన్ గుర్తుపై పోటీ చేసి గెలుపొందారు. పట్టణంలో నీటి ఎద్దడి గుర్తించి భవిష్యత్తులో తదనుగుణంగా ప్రణాళిక రచించి నర్రా సుజాత ఆమె భర్త నర్రా కేశన్న ప్రతి వార్డుల్లో ట్యాంకులు ఏర్పాటుచేసి తద్వారా నీటి ఎద్దడిని నిర్మూలించిన ఘనత దక్కించుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడం వెనక నర్రా దంపతుల చలువే. మరమ్మతుకు నోచుకోని బోరు గురించి అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# పిఎస్ఎఫ్ఐ ఉరవకొండ నియోజవర్గం నూతన కమిటీ ఎన్నిక




**ఉరవకొండ ఏప్రిల్ 10:–** ఉరవకొండ పట్టణంలో పిఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతిభ భారతి ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గ పీ ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శిగా చిరంజీవి ను మరియు అధ్యక్షులుగా హిరణ్య ను అలాగే కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ నియోజవర్గంలోని విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, కరువు జిల్లాలో అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అలాగే ప్రభుత్వ హాస్టల్స్ శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన సమయానికి ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు అందించాలని, జిల్లాలోని కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజులు అరికట్టాలని,అలాగే , , ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల అమ్మకాన్ని పూర్తిగా నిషేధించాలని పి ఎస్ ఎఫ్ ఐ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కుళ్లాయి స్వామి దేవేంద్ర షమ్ము చత్రపతి సాయి చరణ్ రవితేజ ప్రిన్స్ ,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వారి సేవలో 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ టీం



**తిరుపతి ఏప్రిల్ 10:–** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకుడు నందమూరి కల్యాణ్ రామ్, ప్రముఖ సినీ నటి విజయశాంతి, చిత్ర దర్శక నిర్మాతలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. నందమూరి కల్యాణ్ రామ్, విజయశాంతిని చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. సెల్ఫీలు, ఫొటోలో దిగేందుకు ఎగబడ్డారు. దర్శన అనంతరం ఆలయం వెలుపల విజయ శాంతి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 18 వ తేదీ అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విడుదల కానుందని చిత్రం ఘనవిజయం సాధించాలని అన్నారు. అనంతరం కళ్యాణ్ రామ్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనం ఎంతో ఆనందంగా ఉండదని 18న విడుదల అవుతున్న సినిమాకు ప్రేక్షకులు ఆదరించే విధంగా శ్రీవారు ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రం చిత్రీకరణ పూర్తి అయింది. 18 న చిత్రం విడుదల కానుంది. ప్రమోషన్ లో భాగంగా చిత్ర బృందం పలు ప్రాంతాల్లో పర్యటన చేస్తూ వస్తుంది.

# అన్నమాచార్యలో జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్

**రాజంపేట ఏప్రిల్ 10–** అన్నమాచార్య యూనివర్శిటీ లో జాతీయస్థాయి టెక్ ఫెస్ట్ 2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.కే. వ్యాలీ క్యాంపస్, ఆర్జీయూకేటీ –ఏపీ డైరెక్టర్ డా. ఏవీవీఎస్ కుమార స్వామి గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారై "సాంకేతిక రంగంలో జరిగే మార్పులను గుర్తించి, విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అప్‌డేట్ చేసుకుంటూ కొత్త విషయాలను నేర్చుకోవాలని అప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధించ వచ్చు అని వివరించారు. వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి టెక్ ఫెస్ట్ వేదికలు విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే గొప్ప అవకాశాలుగా నిలుస్తాయని చెప్పారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ సృజనాత్మకతను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి" అని సూచించారు. ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ గారు మాట్లాడుతూ, "ఇలాంటి వేదికలు విద్యార్థుల కు ఎంత ఉపయోగపడుతుందని కావున వీటిని విద్యార్థులందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు , విద్యార్థి వ్యవహారాల డీన్ డా. ఎం. సుబ్బారావు విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, కోడింగ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, షార్ట్ ఫిల్మ్ మేకింగ్ వంటి సాంకేతిక కార్యక్రమాల తో పాటు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు.




# కూడేరు సంగమేశ్వరునికి రూ 50వేలు విరాళాలు అందించిన కోకాఆంజనేయులు దంపతులు



**ఉరవకొండ ఏప్రిల్ 10: –** నియోజకవర్గ పరిధి లో కూడేరు శ్రీ సంఘమేశ్వర స్వామి దేవస్థానం లో భక్తులు నూతన రథ నిర్మాణం తలపెట్టారు. ఇందులో భాగంగా బళ్లారి వ్యాపారి, నింబగళ్లు గ్రామానికి చెందిన కోకా ఆంజనేయులు దంపతులు రూ 50వేలు నగదు విరాళాం అందజేశారు. దాతలు ఆంజనేయ దంపతుల పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమం లో నింబగళ్లు బాబు తదితర భక్తులు పాల్గొన్నారు. నూతన రథ నిర్మాణానికి భక్తులు ఇతోధికంగా విరాళాలు అందజేసి స్వామీ వారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం అధికారులు విడుదల చేసిన ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# పల్లేర్ల అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం

**- హాజరైన సూపర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 10:–** ఆత్మకూర్ (యం) మండలంలోని పల్లేర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూచిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు బాలింతలుఈ ఆహారాన్ని తీసుకోవాలని,గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.తల్లులకు, గర్భిణీ స్త్రీలకు,బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాధవి, అండాలు,మేఘాలత మరియు చిన్నారులు,తల్లులు,గర్భవతులు తదితరులు పాల్గోన్నారు.

# పైప్ లైన్ లీకేజీలను అరికట్టండి



**రాజంపేట ఏప్రిల్ 10:–** రాజంపేట పట్టణం నూనె వారి పల్లె రోడ్డు లోని సాయి విద్యాలయం దగ్గర ఉన్న మురుగు కాలవ పక్కన ఉన్నటువంటి తాగునీటి పైపులైను దెబ్బతినడంతో నీరంతా వృధాగా పోతుంది., దీంతో మురుగునీరు తాగునీటి పైపుల్లో కి చేరి మంచినీరు కలుషిత మౌతోందని వెంటనే ఈ పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టి పైప్ లైన్ లీకేజీని అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ

**ఒంటిమిట్ట ఏప్రిల్ 10:** ఒంటిమిట్టలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను గురువారం సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు.ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రాముని కి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని శ్రీ కళ్యాణ అప్పారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

**● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా**

**ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు**



**కడప ఏప్రిల్ 10:-** నేటి నుంచి శుక్రవారం ఒంటిమిట్ట లో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కడప నగరంలో, ఒంటిమిట్ట రహదారి, రేణిగుంట రహదారిపై ట్రాఫిక్ మళ్లింపు అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి పత్రికా ప్రకటన విడుదల చేశారు. మళ్ళింపు ఈ నెల 11 వ తేదీ ఉదయం నుండి 12 వ తేది ఉదయం వరకూ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాతీయ రహదారి-716 మీదుగా వచ్చు భారీ వాహనాలను రేణిగుంట, రాజంపేట, కడప వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా జాతీయ రహదారి-716 మీదుగా కాకుండా ఇతర మార్గాలలో 11వ తేది ఉదయం 06:00 గం.ల నుండి 12వ తేది ఉదయం 10 గం.ల వరకు దారి మళ్ళించడం జరుగుతుంది. రాజంపేట వైపు నుండి వచ్చు ద్విచక్ర వాహనాలు, ఆర్.టి.సి. బస్సులు ఒంటిమిట్ట మండలం సాలాబాద్ క్రాస్ వద్ద మరియు సిద్ధవటం మండలం ఉప్పరపల్లి సాయిబాబా గుడి వద్ద 11 వ తేది మధ్యాహ్నం 12:00 గం.ల నుండి 12 వ తేది ఉదయం 10 గం.ల వరకు దారి మళ్ళించడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు. **వాహనాల దారి మళ్లింపు వివరాలు:** కడప నుండి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు కడప నగరం అలంఖాన్ పల్లి ఇర్కాన్ జంక్షన్ నుండి ఊటుకూరు సర్కిల్, రాయచోటి మీదుగా తిరుపతి వెళ్ళాలి. తిరుపతి నుండి కడప వైపు వచ్చే భారీ వాహనాలు, రవాణా వాహనాలు రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి. రాజంపేట వైపు నుండి కడప వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా దారి మళ్లింపు. రాజంపేట వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు సాలాబాద్ నుండి ఇబ్రహీం పేట, మాధవరం మీదుగా పంపబడును. **18 చోట్ల పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు:** శ్రీ సీతారామ కళ్యాణానికి రాజంపేట వైపు నుండి వచ్చే భక్తులు టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను సాలాబాద్ సమీపంలో 5 చోట్ల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో క్రమపద్ధతిలో నిలపాలి. కల్యాణ వేదిక నుండి కడప మార్గంలో 13 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. కడప రహదారి వైపు పార్కింగ్ ప్రదేశాల వివరాలు: కడప వైపు నుండి ఒంటిమిట్ట వచ్చే భక్తుల కొరకు 13 ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడమైనది.

# నాన్నకు ప్రేమతో రెస్టారెంట్ ప్రారంభించిన జనసేన నాయకులు జీవీ రమణ



**కడప ఏప్రిల్ 10 :-** నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు డిసిసి బ్యాంక్ ఎదురుగా పాత మంత్ర లో నూతనంగా ఏర్పాటు చేసిన నాన్నకు ప్రేమతో రెస్టారెంట్" ను గురువారం జనసేన నాయకులు జీవీ. రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్నకు ప్రేమతో ఫ్యామిలీ రెస్టారెంట్ సౌకర్యవంతంగా అధునాతన రుచులతో ఉంటుందని ఆయన తెలిపారు. హెూటల్ యజమానులు నాగూర్ భాష, అర్జున్ లు మాట్లాడుతూ మా నాన్నకు ప్రేమతో రెస్టారెంట్లో ఉదయం టిఫన్, దోష ఇడ్లీ పూరి, ఊతపం, ఇరానీ చాయ్, పిజ్జా, మేమ్స్, ఫ్రైడ్ చికెన్, శాండ్విచ్, ఇడ్లీ వడ, బర్గర్, దోశ, వంటి ఆహార పదార్థాలు కూడా సరసమైన ధరలకే లభించునని మధ్యాహ్నం, రాత్రి బిర్యాని, మంది సౌత్ ఇండియన్ శాఖాహార మాంసాహార లభించును అన్నారు. ఆహ్లాదమైన వాతావరణం ఉండడంతో ఫ్యామిలీతో ఆనందంగా గడపవచ్చునని వారు తెలిపారు. హెూటల్ ను అధునాతనంగా, ప్రత్యేకంగా తయారు చేశామన్నారు. మా రెస్టారెంట్లో సరసమైన ధరలతో అందరికీ నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడమే నాన్నకు ప్రేమతో రెస్టారెంట్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాలే శివ, సిద్దు, వేణుగోపాల్ రెడ్డి, స్వరూప్, భరత్, లక్కీ రాము, బాబు, మణిదీప్, టిడిపి నాయకులు శ్రీనివాసులు తో పాటు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో లోపాలు లేకుండా పక్కగా సర్వే నిర్వహించాలి

**● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఏప్రిల్ 10:-** పైలెట్ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా, పక్కగా రీ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సర్వే, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన సి.బెలగల్ మండల కేంద్రంలోని సి.బెలగల్ గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేశారా, లేదా అని కలెక్టర్ ఏడి, సర్వే ని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రోవర్ ద్వారా తీసుకున్న కో ఆర్డినేట్ పాయింట్స్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడే ఉన్న పొలం రైతులు మల్లకొల్లు, లింగన్న ల తో కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా నోటీసులు ఇచ్చారా, కొలతలు వేసే సమయంలో మీరు ఉన్నారా, ఏమైనా ఇబ్బందులు కలిగాయా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. పొలంలో పంట ఏం వేశారు, ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు, ఎకరానికి ఎంత దిగుబడి వచ్చింది, లాభం ఎంత వచ్చింద నే విషయాలను కలెక్టర్ రైతులను ఆరా తీశారు, ఉల్లి పంట వేయడం జరిగిందని ఈసారి ఉల్లి పంటకి ధర బాగున్నప్పటికీ, నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో అనుకున్న స్థాయిలో చేతికి పంట రాలేదని కలెక్టర్ కి రైతులు వివరించారు.... పంట దిగుబడి ఎందుకు తక్కువగా వస్తుంది, నీరు పొలాలకు ఎందుకు సరిగ్గా ఉపయోగకరంగా లేదు అనే విషయాలను తెలుసుకునేందుకు నీటిని, సాయిల్ ను చెక్ చేయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాంగో కేఫ్ అండ్ రెస్టారెంట్

**● ప్రారంభకులు ఎం.వి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ**



**కడప ఏప్రిల్ 10 :-** నగరంలోని అక్కయపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన "మ్యాంగో కేఫ్ అండ్ రెస్టారెంట్" ను గురువారం ఎమ్మెల్సీ ఎమ్ వి. రామచంద్రారెడ్డి, శ్రీదేవి (46 వ డివిజన్ కార్పొరేటర్) లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వారికి సరసమైన రేట్లలో సౌకర్యవంతంగా అధునాతన రుచులతో మ్యాంగో కేఫ్ అండ్ రెస్టారెంట్ ఉంటుందని ఆయన తెలిపారు. హెూటల్ యజమాని బీబీ మాట్లాడుతూ మా వద్ద మ్యాంగో కేఫ్ డ్రై ఫ్రూట్స్, తల్ బినా, ఇరానీ చాయ్, వంటి పదార్థాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ పదార్థాల వాడకం వలన వృద్ధాప్యంలో నీరసాన్ని తగ్గిస్తుందని దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆమె అన్నారు. మా వద్ద కొన్ని అధ్యయనాల ప్రకారం "తల్బీన" మానసిక స్థితిని మెరుగుపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందన్నారు అధిక బరువు నిర్వహణ ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన తల్బీనా తిన్న తర్వాత చాలా సేపటి వరకు కడుపు నిండిన భావన కలుగుతుందని దీనివల్ల బరువు నియంత్రణలో ఉంటుందని అందుకే వీటిని ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకొచ్చామని హెూటల్ యజమాని బీబీ తెలిపారు. వీటితో పాటు పిజ్జా, మేమ్స్, ఫ్రైడ్ చికెన్, శాండ్విచ్, ఇడ్లీ వడ, బర్గర్, దోశ, మూజితో, మిల్క్ షేక్, వంటి ఆహార పదార్థాలు కూడా సరసమైన ధరలకే లభించునని సాయంత్రం పూట ఆహ్లాదమైన వాతావరణం ఉండడంతో ఫ్యామిలీతో ఆనందంగా గడపవచ్చునని ఆమె తెలిపారు. అనంతరం షేక్ నాగూర్ భాష మాట్లాడుతూ హెూటల్ ను అధునాతనంగా, ప్రత్యేకంగా తయారు చేశామన్నారు. మా కేఫ్ లో సరసమైన ధరలతో అందరికీ నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడమే మ్యాంగో కేఫ్ అండ్ రెస్టారెంట్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబ్జి తో పాటు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలేష్‌నీ స్థాయి తెలుసుకుని విమర్శించాలి

**● వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య**




**కడప ఏప్రిల్ 10 :-** టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ ఇతరులను విమర్శించే ముందు తొలుత నీ స్థాయి తెలుసుకుని మాట్లాడాలని వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయి దత్త హితవు పలికారు. కడప నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలేష్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ సీఎం వైయస్ జగన్‌ను విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నువ్వు టిడిపిలోకి చేరి లక్షలాది రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇంటిపైన రాహుల్ గాంధీ ఫోటో పెట్టుకుని, తెలుగుదేశం పార్టీలో తిరుగుతున్నావని, ఇంతకు నువ్వు ఏ పార్టీలో ఉన్నావనేది స్పష్టం చేయాలన్నారు. విద్యార్థి సంఘ నాయకునిగా నీ దగ్గరికి సమస్యలు చెప్పుకునేందుకు విద్యార్థులు వస్తే వారి దగ్గర సైతం ముక్కు పిండి వసూలు చేస్తున్నావని విమర్శించారు. యోగివేమన యూనివర్సిటీ, జిల్లాలోని జూనియర్, డిగ్రీ కాలేజీల, ఓపెన్ యూనివర్సిటీ అధికారుల వద్ద బెదిరించి డబ్బులు వసూలు చేస్తూ దందాలకు పాల్పడటం నిజమా కాదా అని తిరుమలేశ్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా మాజీ సీఎం వైఎస్ జగన్ ను , ఇతర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుగా విమర్శలు చేస్తే నీ అవినీతి అక్రమాలు ఆధారాలతో సహా రాబోయే రోజుల్లో మీడియా ముందుకు తీసుకొని వస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# సుందరంగా ముస్తాబైన గచ్చిబౌలి గల్లీలు



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 10:-** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గచ్చిబౌలి జంక్షన్, నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తాల వద్ద చేపట్టిన సుందరికరణ పనులను విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలిలను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలి ని సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందనీ అన్నారు. అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగింది, ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగి%శీ%ధన్నారు. చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడలిలను ఏర్పాట్లు చేయడం జరిగినది, పిల్లలు, వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా , కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గచ్చిబౌలిని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దే దిశగా ప్రతి కూడలిని ఒక పరిపూర్ణ రూపంలో అందుబాటులోకి తెస్తున్నాం. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి: రాముడు యువసేన సేవా సంస్థ



**రాయచోటి ఏప్రిల్ 10:** ప్రాణాలు కాపాడండి అని రాముడు యువసేన సేవా సంస్థ అధ్యక్షులు కిరణ్ కుమార్ రాజు అన్నారు మనకోసం మాత్రమే మనం ఆలోచించుకుంటూ ఉంటున్నాం అంటే అది మన స్వార్థం అవుతుందిఇతరులకు కూడా మన వంతు సహాయం చేయాలి అని మనకి ఉంటే అది మానవత్వం అవుతుంది ఒకరికి రక్త దానం చేస్తున్నాం అంటే ఒకరి ప్రాణం కాపాడినట్టే అటువంటి కోవలోకి రాముడు యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ కి చెందిన తలస్మియా పేషెంట్ కి బ్లడ్ కావాలి అని అడిగిన వెంటనే ఎప్పుడు కూడా బ్లడ్ ఇవ్వడానికి ముందు ఉండేమా స్నేహితుడు కిరణ్ కుమార్ రాజు మహమ్మద్ ఇస్తాను అని వెంటనే శ్రీ దీపా బ్లడ్ బ్యాంక్ కు వచ్చి బ్లడ్ గ్రూప్ (O+వి ఈ)రక్తదానం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో రాముడు యువసేన సంస్థ ఆదక్షుడు బిందు రెడ్డి తదితరులు దీపా బ్లడ్ బ్యాంక్ సంబంధి పాల్గొన్నారు.

# ఆకస్మిక పర్యటనలో జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్.సలీమ్ భాష



**బొమ్మనహాల్ ఏప్రిల్ 10:-** బొమ్మనహాల్ మండలం పరిధిలోని లింగదహాల్,కోలగనహళ్లి గ్రామాలలో, అనంతపురం జిల్లా డ్వామా నీటి యజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్.సలీమ్ భాష, మరియు రాయదుర్గం ఏపీడి, డిఎల్డిఓ,నాగేశ్వరరావు, మండల ఎంపీడీవో,విజయభాస్కర్,తో కలిసి,మండల కేంద్రంలో,ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అవిన్యూ ప్లాంటేషన్,పండ్ల మొక్కల పెంపకం,గోకులం షెడ్డు,పశువుల నీటి తొట్టె నిర్మాణన్ని,ఆకస్మికంగా తనిఖీ చేశారు,అనంతరం స్థానిక ఎంపీడీవో,కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష నిర్వహించి,రోజువారీ ఉపాధి పనులకు కూలీల సంఖ్యను పెంచాలని,ఫారం ఫాండ్,వ్యక్తిగత ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయలని క్షేత్రస్థా యి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు,అనంతరం ముఖ్యమంత్రి హామీలో భాగంగా నేమకల్లు గ్రామంలో మంజురై నిర్మాణంలో ఉన్న పనులను తనిఖీ చేశారు,ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీ డీవో సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,ఇంజనీర్లు,పాల్గొన్నారు,

# ఘనంగా చేనేత కార్మిక సంఘం 90వ వార్షికోత్సవం



**యాడికి ఏప్రిల్ 10 :-** యాడికి మండలం వెంగమ నాయుడు కాలనీలో గురువారం చేనేత కార్మిక సంఘం 90వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేనేత కార్మికులు, కాలనీ వాసులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు, జిల్లా సహాయ కార్యదర్శి గుండా శ్రీనివాసులు, హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలూరు లక్ష్మయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలూరు లక్ష్మయ్య, పామిశెట్టి గోవిందు, జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ దేశంలో రెండవ అతి పెద్ద రంగం చేనేత రంగమని , అలాంటి చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి కేటాయించిన రిజర్వేషన్లను అమలు పరచడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం వల్ల, చేనేత మగ్గాలపై తయారు చేసే 11 రకాలను తయారీ ఉత్పత్తులను పవర్ లూమ్ మీద తయారు చేయడం వల్ల,చేనేత కార్మికుల చీరలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీ నేతల నేస్తం 24 వేల రూపాయలను పెంచి నేతన్న నేస్తం అందిస్తామని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు చేనేతలకు రెండు వేల కోట్ల రూ.లు. నిధులు కేటాయించి ఆర్థిక భరోసా కల్పించాలన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించి చేనేతలకు అండగా నిలవాలని వారు కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి పెద్దవడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, పుట్లూరు నరసింహులు వెంకటస్వామి ,,ఆంజనేయులు చేనేత కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పార్టీ అభివృద్ధి కోసం పాటుపడండి




**- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి**

**కర్నూలు ఏప్రిల్ 10:-** వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని, రానున్న భవిష్యత్తు మనదేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కర్నూలు మండల జడ్పిటిసి సందె పోగు ప్రసన్న కుమార్ విజయవాడ వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పార్టీ యొక్క స్థితిగతులు, కార్యకర్తల బాగోగులపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చర్చించినట్లు ప్రసన్న తెలిపారు. త్వరలో ప్రజల్లోకి వచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారని తెలిపారు.

తెలుగు-వెలుగు

శుక్రవారం,
11 ఏప్రిల్ 2025



# వక్ఫ్ బోర్డు బిల్లుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు

● సంఘీభావం తెలపడానికి బైక్ ర్యాలీ చేపట్టిన యాడికి ముస్లిం సోదరులు



**యాడికి ఏప్రిల్ 10:-** యాడికి మండలం యాడికి, రాయల చెరువు, మసీదుల నుండి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వక్ఫ్ బోర్డు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడానికి నిరసనగా మండలంలోని ముస్లిం సోదరులు బస్టాండ్ కూడలిలోని మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు అనంతరం పురవీధుల గుండా బైకు ర్యాలీ నిర్వహించి తాడిపత్రి పట్టణంలోని సిద్ధి భాష దర్గా వద్ద ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలకు మద్దతుగా మండలంలోని పలు మసీదుల నుండి మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తాడిపత్రి పట్టణంలోని రిలే దీక్షకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు అనంతరం చాంద్ భాషా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్ ను ఏకపక్షంగా ఆమోదించడాన్ని ముస్లిమ్ సోదరులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదించడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య, ఆకలి చావులు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ బిల్లు వల్ల పేద ముస్లింలకు న్యాయం జరుగుతుంది అని కేంద్రంలోని పెద్దలు చెప్పుచున్నారు కానీ 24 గంటలు ఒక వర్గం మీద దాడి చేస్తున్నారు. అటువంటిది ఆ వర్గానికి మంచి చేస్తామంటే హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు. అనంతరం జూటూరు రబ్బాని మాట్లాడుతూ కొంతమంది సోషల్ మీడియాలో దేశంలో ఏ స్థలాన్ని అయినా వక్ఫ్ బోర్డు కబ్జా చేసే అధికారాన్ని వక్ఫ్ కు గత ప్రభుత్వం ఇచ్చింది అని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అటువంటిది ఏమీ లేదు అంతా అబద్ధం వక్ఫ్ బోర్డు స్థలాలు ప్రభుత్వం ద్వారా సర్వే చేయబడి నిజంగా వక్ఫ్ భూమి అవునా కాదో నిర్ధారణ చేసుకున్నాకే ప్రభుత్వం వక్ఫ్ బోర్డు స్థలాలకు ఆమోదంఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు మసీదుల మత గురువులు, మరియు సలీం భాషా, స్టార్ ఎలక్ట్రికల్ షరీఫ్, సులేమాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, హాజీ మస్తాన్, ఫిరోజ్ భాష, అచ్చుకట్ల భాష, హాజీ వలి, కోటవీధి షేక్ష, జాఫర్, పఠాన్ ఫారూఖ్, మొహమ్మద్, మిడుతురు షాను, చికెన్ వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2కె 25 టెక్నికల్ సింపోజియంకు అపూర్వ స్పందన

● శ్రీ సాయి ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి




**రాయచోటి ఏప్రిల్ 10:-** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఉన్న శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం "సాయి సాంకేతిక - 2కె 25" వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.ఎన్.ఎస్. అకాడమీ, తిరుపతి డైరెక్టర్ శ్రీనివాసులు , విశిష్ట అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ రెడ్డి , మరియు శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సదస్సుకు ఉమ్మడి కడప-చిత్తూరు జిల్లాల ఆదిత్య, కే.ఎస్.ఆర్.ఎం, కే.ఓ.ఆర్.ఎం, అన్నమాచార్య, గౌతమి, శ్రీనివాస వంటి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యార్థులకు మొదటి సంవత్సరం అత్యంత కీలకమైందని, గణిత శాస్త్రం ప్రతి శాఖకు ఆధారభూతమని, గణితంపై పట్టు వలన సాఫ్ట్వేర్ రంగం మరియు ఉద్యోగ పోటీపరీక్షల్లో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి సింపోజియంలు, పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్ పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగవుతుందని అభిప్రాయపడ్డారు. డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు కోర్సు ప్రణాళికతో ముందుకు సాగితే, టెక్నికల్ సింపోజియంల ద్వారా పలు అంశాలపై అవగాహన పెరుగుతుందని, ఆత్మవిశ్వాసం పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. గత 24 ఏళ్లుగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల రాయలసీమలో గోల్డ్ మెడల్స్, ప్రతిభ అవార్డుల రూపంలో యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నదని, ప్రతీ సంవత్సరం అర్హులైన విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థలలో వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ఈ సదస్సుకు కన్వీనర్ డాక్టర్ ఎన్. నాగేంద్ర గారు మాట్లాడుతూ, మొదటి సంవత్సరం నుండే ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం వలన విద్యార్థుల అభివ్యక్తి సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని తెలిపారు. ఈ టెక్నికల్ సింపోజియంలో మాథమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు ఇంగ్లీష్ విభాగాలలో మొత్తం 194 పత్రాలు సమర్పించబడ్డాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు అభినందనలు వెల్లువ

**ఉరవకొండ ఏప్రిల్ 10:** అనంతపురంలో ఆర్థిక శాఖామంత్రి శ్ పయ్యావుల కేశవ్కు అభినందనలు తెలియజేసిన ఉరవకొండ పట్టణ జై భీమ్ (మాల) సంఘం నేతలు మంత్రి పయ్యావుల కేశవ్ 25 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గాను సంఘం తరఫున మంత్రి కేశవ్ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం: కొమిరిశెట్టి సాయి బాబా



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 10:-** బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 27న వరంగల్ లో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బిఆరెస్ నేతలు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం మియాపూర్ లోని శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మరియు వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ల ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిథి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరైన సందర్భంగా భాగంగా సాయిబాబా మరియు రోజాదేవి లు మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు, ప్రతి కార్యకర్త హాజరై సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. నాయకులు పోయినంత మాత్రానా పార్టీ బలహీన పడలేదనీ, క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఉందని తెలిపారు. ఉద్యమం నుండి మొదలైన రాజకీయ పార్టీ మళ్ళీ అదే ఉద్యమం ల మొదలై పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్, పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, రోజా కలధిండి, హరీష్ రావు, రవీందర్ యాదవ్, సీమల రమేష్ కురుమ, బాబు మోహన్ మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, తిరుమలేష్, శ్రీకాంత్ యాదవ్, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ మార్గమే కాంగ్రెస్ లక్ష్యం

● నకిలీ దేశభక్తితో ప్రజలను మోసగిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్

● డిసిసి అధ్యక్షురాలు ఎన్ డి. విజయ జ్యోతి



**కడప ఏప్రిల్ 10 :-** న్యాయమార్గమే కాంగ్రెస్ లక్ష్యం - నకిలీ దేశభక్తితో ప్రజలను మోసగిస్తున్న బీజేపీ-ఆర్.ఎస్.ఎస్.డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ అహ్మదాబాద్లో ముగిసిన 86వ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పలు కీలక తీర్మానాలను ప్రకటించింది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రధాన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా వారు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణపై కాంగ్రెస్ పార్టీ యొక్క నిబద్ధతను స్పష్టంగా వెల్లడించారు. రాహుల్ గాంధీ పేర్కొన్న ముఖ్యాంశాలుకుల గణన నిర్వహణపై గట్టి డిమాండ్: సమాజంలో సామాజిక న్యాయం అమలు కావాలంటే కుల గణన అత్యవసరం. 50% రిజర్వేషన్ పరిమితిని తొలగించాలన్న డిమాండ్ను పునరుద్ఘాటించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఇది మత స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీకి బలమైన ఆధారంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలు (డీసీసీ), జిల్లా స్థాయి నాయకత్వం నిలవాలని, అదే పార్టీ నిర్మాణానికి మూలస్తంభంగా మారాలని తెలిపారు. ఈ సమావేశంలో "న్యాపథ్" (న్యాయ మార్గం) అనే పేరుతో తీర్మానం ఆమోదించబడింది. విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, సయ్యద్ గౌస్ పీర్ ,అబ్దుల్ సత్తార్, మైనుద్దీన్, సంజయ్ కాంత, హమీద్, ఖాదర్ ఖాన్, రహమతుల్లా ఖాన్, షేక్ నీలం, సిరాజుద్దీన్, కమల్ బాషా, ముబారక్, హరిప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

● ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతనికి కృషి చేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలి: ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం వెల్లుల్ల రోడ్డు ఫంక్షన్ హాల్ లో గురువారం జరి గింది ఈ కార్యక్ర మానికి జిల్లా అధ్య క్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎ మ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ముఖ్య కా ర్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మ ల్లాపూర్ మండలం ముత్యంపేట ఆటో యూనియన్ బీఆర్ఎస్ పార్టీ రజోత్స వం వరంగల్ లో జరిగే ఛలో వరంగల్ కా ర్య క్రమానికి పార్టీ నిధుల కింద 5000 రూపాయలు జిల్లా అధ్యక్షులు కల్వకుం ట్ల విద్యాసాగర్ రావు కి అందజేశారు. ఈ సమావేశంలో ముఖ్య కార్యకర్తలు వారి సలహాలు సూచనలు తెలుసుకొని అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతని కృషి చేయాలని కెసిఆ ర్ అడుగుజాడల్లో నడిచి పార్టీకి పూర్వ వైభవం తేవాలని నియోజకవర్గంలో మ న పార్టీకి మంచి పట్టు ఉందని దానికి ప్ర తి కార్యకర్త వచ్చే సర్పంచి ఎంపీటీసీ జె డ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చా టాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు కల్వ కుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్స వాలు పురస్కరించుకొని చలో వరంగల్ సభను జరుపుకుందామని దానికి ప్రతి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ని యోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజ లను కలిసి పార్టీ చేసిన అభివృద్ధి పను లగురించి తెలిపి వరంగల్ సభకు తీసు కురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, ము న్సి పల్ మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పి టిసిలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్

- కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డిలు




**ఓబులవారిపల్లి ఏప్రిల్ 10 :-** ఓబులవారిపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను సిసి రోడ్లను అభివృద్ధి పనులను గురువారం ప్రభుత్వ విప్పు మరియు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డిలు అధికారికంగా ప్రారంభించారు కొర్లకుంట సంజీవపురం జీవిపురం పంచాయతీలోని నూకనపల్లి ఓబులవారిపల్లి మండలంలోని పున్నాగ వారి పల్లి పంచాయతీలలో ఇటీవల నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించి ప్రజలతో మమేకమై ముచ్చటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న అన్నారు రైల్వే కోడూరు కి ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేసి ప్రజాప్రయోజనాలను కాపాడుతూ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండలం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు ఆర్డబ్ల్యుఎఫ్సి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాల ద్వారా పార్టీని ప్రజలలోకి తీసుకెళ్దాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

**దేవనకొండ ఏప్రిల్ 10:-** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం విస్తృతమైనటువంటి పోరాటాలు నిర్వహించినప్పుడే పార్టీ బలోపేతం కావడానికి అవకాశం ఉందనీ, ప్రజా పోరాటలలో పార్టీ సభ్యులు ముందుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ అన్నారు. గురువారం సిపిఎం పార్టీ లో నూతనంగా పార్టీ సభ్యులుగా ఎన్నిక నువ్వు నమ్ముతావా లేదా అయిన నాలుగు గ్రామాలకు సంబంధించిన 24 మంది సభ్యులకు పార్టీ నిర్మాణం, పోరాటాల నేపథ్యము ,పని పద్ధతులు పై గౌస్ దేశాయ్ వివరించారు. పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌస్ దేశాయ్,వీరశేఖర్ లు మాట్లాడుతూ మండలంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా సాగునీరు కు అన్ని అవకాశాలున్న పాలకుల నిర్లక్ష్యం మూలంగా సాగు నీరు అందడం లేదని అదేవిధంగా రోడ్లు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు అదేవిధంగా ప్రభుత్వంలు విధిస్తున్నటువంటి భారాలకు వ్యతిరేకంగా సమరశీలమైన పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పాలకుల నిర్లక్ష్యం మూలంగా మండలానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి పాలకుల యొక్క ప్రజా వ్యతిరేక పాలన ఎండగట్టాలని వారు వివరించారు ప్రజా పోరాటాలే పార్టీకి పునాదని ఆ విధమైనటువంటి కార్య చరణ అందరూ అలవర్చుకోవాలని పేర్కొన్నారు,పార్టీ సిద్ధాంతాన్నికి కనుగుణంగా ప్రజల మన్నలను చురగొనాలని మండలంలో తిరుగులేని శక్తిగా పార్టీని నిర్మించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష మహబూబ్ బాషా సీనియర్ నాయకులు బజారి మహేంద్ర అదేవిధంగా ఆయా గ్రామాల నాయకులు శ్రీనివాసులు సుధాకర్ రవీంద్ర బలరాముడు లతీఫ్ దొడ్డప్ప లోకయ్య బడే సాబ్ సూర్యచంద్ర వీరప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నేడు డయల్ యువర్ డి.ఎం. ఫోన్ ఇన్ కార్యక్రమం



**కోరుట్ల ఏప్రిల్ 10:** మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రయాణీకులకు,మల్లాపూర్, మరియు ఇ బ్రహీంపట్నం మండలాల పరిధిలో గల ప్రయాణికులకు విజ్ఞప్తి నేడు "డయల్ యువర్ డి.ఎం. ఫోన్ ఇన్ కార్యక్రమం" నిర్వహించబడును . కావున మెట్ పల్లి డిపో పరిదిలో గ ల ప్రయాణికులందరూ ఈ కార్యక్ర మంలో పాల్గొని మీ యొక్క సమ స్యలను తెలుపగలరనీ మరియు డిపో అభివృద్ధి కి మీ సలహాలు, సూచనలు అందించవలసిందిగా డిపో మేనేజర్ తెలిపారు. సంప్రదించ చాల్సిన మా ఫోన్ నెంబర్: 99592 25927 సాయంత్రం: 4.00. నుండి గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే అని మేనేజర్ తెలిపారు

# కాంగ్రెస్ కుల రాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు



మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్దంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకో తకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియా లజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపి ంచినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్దికోసం పోరాడు తున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుం ది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

---

## ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

- వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి



**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

## ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

- రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం
- పోలీసులను తిట్టి చిల్లర నేతగా విమర్శలపాలు

**అమరావతి,ఏప్రిల్10:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న



విమర్శలు ఉన్నాయి. రాజధాని అమ రావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వ డానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించ మని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజలు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

## నకిలీ విత్తనాలతో జాగ్రత్త

- గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్,ఏప్రిల్10:** ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం



కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది.

# సంజూ శాంసన్‌కు జరిమానా..



పరాజయ భారంతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ పై బీసీసీఐ కొరఢా ఝుళిపించింది. బుధవారం గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను అతనికి రూ.24 లక్షల జరిమానా విధించింది. ఈ సీజన్ లో ఇలాంటి తప్పిదానికి పాల్పడటంతో రాయల్స్ కు ఇది రెండోసారి కావడం గమనార్హం. గతంలో రియాన్ పరాగ్ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను రాయల్స్ పై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. తాజాగా రెండోసారి కూడా ఇలాంటి పొరపాటు చేయడంతో ప్లేయింగ్ లెవన్ లోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ.6 లక్షల జరిమానా విధించింది. ఇంపాక్ట్ ప్లేయర్ కు కూడా ఇది వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. గుజరాత్ పై తమ ప్రణాళికలు ఫలించలేదని సంజూ పేర్కొన్నాడు. గుజరాత్ తో ఆరంభంలోనే తమ బౌలర్లు ప్రణాళికలకు తగినట్లుగా బౌలింగ్ చేశారని, ముఖ్యంగా గుజరాత్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను మంచి ప్లాన్ తో జోఫ్రా ఆర్చర్ ఔట్ చేసినట్లు సంజూ తెలిపాడు. ఆ తర్వాత బౌలర్లు ఎక్కువగా పరుగులు సమర్పించుకోవడం, అనుకున్న దానికంటే 15-20 పరుగులు ఎక్కువగా ఇచ్చారని పేర్కొన్నాడు. అలాగే బ్యాటింగ్ లో కీలకదశలో వికెట్లు కోల్పోవడం కొంపముంచిందని తెలిపాడు. ముందుగా తనతో మంచి భాగస్వామ్యం నెలకొల్పిన పరాగ్ కీలకదశలో ఔటయ్యాడని, ఆ తర్వాత షిమ్రాన్ హిట్ మెయర్ బౌండరీలు బాదుతూ, టచ్ లో ఉన్నప్పుడు, అనవసరంగా తాను ఔటయినట్లు విచారం వ్యక్తం చేశాడు. ఇక ఈ సీజన్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే రాయల్స్ గెలుపొందింది. ఛేజింగ్ లో రెండుసార్లు విఫలమైంది. దీంతో ప్రస్తుతం రెండు విజయాలతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. మాజీ చాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ సత్తా చాటుతోంది. నాలుగో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేసును దక్కించుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ పై 58 పరుగులతో విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (82)తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో తుషార్ దేశ్ పాండే, మహీశా తీక్షణకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. షిమ్రాన్ హిట్ మెయర్ (52) అద్భుతమైన ఫిఫ్టీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. బౌలర్లలో ప్రసిధ్ కృష్ణకు మూడు వికెట్లు దక్కాయి.

# ఆసియా ఛాంపియన్ షిప్ నుంచి సింధు ఔట్

## • యమగుచి చేతిలో సింధు ఓటమి

2025 ఆసియా ఛాంపియన్ షిప్‌లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్‌లో నెగ్గిన సింధుకు హోరాహోరీగా సాగిన రెండో రౌండ్?లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్‌కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్?షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జపాన్‌కు చెందిన యమగుచితో సింధు గురువారం రెండో రౌండ్?లో ఢీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్‌లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్??లో సింధు కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్‌ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. డూ ఆర్ డై సెట్‌లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్‌లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, గత నాలుగు టోర్నమెంట్?ల్లో సింధు రెండో రౌండ్ దాటకపోవడం గమనార్హం.సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్?లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. ఇక కుల్వంత్‌తో ఢీ కొట్టిన కిరణ్ 21-19 13-21 16-21 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధ్రువ్ కపిల- తానిషా కాస్ట్రో క్వార్టర్ ఫైనల్?కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్ వీ- నికోల్ గొంజాలెస్ చాన్?ను ఢీ కొట్టింది . ఈ రౌండ్?లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.



# టైటాన్స్ వరుసగా నాలుగో గెలుపు

ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. హ్యాట్రిక్‌పై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌ను ఆ జట్టు 58 పరుగుల తేడాతో చిత్తుచేసి వరుసగా నాలుగో విజయం సాధించింది గుజరాత్ టైటాన్స్. 218 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్, 19.2 ఓవర్లలాడి 159కే ఆలౌట్ అయ్యింది. రాయల్స్ బ్యాటర్లలో హెట్‌మయర్ (52బీ 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకం చేశాడు. సంజు శాంసన్ (41బీ 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), రియాన్ పరాగ్ (26: 14 బంతుల్లో ఒక ఫోర్, 3 సిక్స్‌లు) పరుగులు చేసి రాణించారు. యశస్వి జైస్వాల్ (6), నితీశ్ రాణా (1), ధ్రువ్ జురెల్ (5), శుభమ్ దూబె (1) సింగిల్ డిజిట్ స్కోరుకే ఔట్ అయ్యారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడం వల్ల గుజరాత్ 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, రషీద్ ఖాన్ 2, సాయి కిశోర్ 2, సిరాజ్, అర్షద్ ఖాన్, కుల్వంత్ కెజ్రోలియా ఒక్కో వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ 6 వికెట్లు కోల్పోయి 217 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (82బీ 53 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) సీజన్‌లో మూడో హాఫ్ సెంచరీతో మరోసారి మెరిశాడు. జోస్ బట్లర్ (36బీ 25 బంతుల్లో 5 ఫోర్లు), షారుక్ ఖాన్ (36బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించగా, రాహుల్ తెవాతియా (24లిబీ 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చివర్లో దూకుడుగా ఆడాడు. ఇక రాజస్థాన్ బౌలర్లలో మహీశ్ తీక్షణ 2, తుషార్ దేశ్‌పాండే 2, జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ ఒక్కో వికెట్ తీశారు.

# రషీద్ ఖాన్ నో లుక్ షాట్..

## - యశస్వి జైస్వాల్ అద్భుతమైన క్యాచ్

ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ తన వంతు పాత్ర పోషించాడు. 7వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రషీద్.. మొత్తంగా చివర్లో 4 బంతులు ఎదుర్కొని ఒక సిక్స్, ఒక ఫోర్‌తో 12 పరుగులు చేశాడు. ఆ రెండు బౌండరీలు అతడు రాయల్స్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే ఓవర్‌లో కొట్టడం గమనార్హం. కానీ అదే ఓవర్ 6వ బంతికి రషీద్ ఓ చిత్రవిచిత్రమైన షాట్ కొట్టేందుకు ప్రయత్నించి.. ఊహించని విధంగా అవుట్ అయ్యాడు. రషీద్ నో లుక్ షాట్ అతడికి బౌండరీ తెచ్చిపెడుతుందని అనుకుంటే.. యశ్వసి జైస్వాల్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 217 పరుగులు చేయగా.. టార్గెట్ ఛేధించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడమే కాదు.. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని అందుకుని పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచింది.





# విశ్వ క్రీడల్లో క్రికెట్..

## • 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌కు అనుమతి

## • ఆరు జట్లు పాల్గొనే అవకాశం

## • జట్ల ఎంపిక కోసం కసరత్తు ప్రారంభం

లాస్ ఏంజిలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే చివరి సారిగా 1900లో ఒలింపిక్స్ లో క్రికెట్ జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇన్నాళ్లకు అంటే, దాదాపు 128 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మక లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు లభించింది. తాజాగా ఈ ఒలింపిక్స్ లో క్రికెట్ కు సంబంధించిన మరో కొత్త విషయాన్ని అధికారికంగా ప్రకటించారు ఒలింపిక్స్ నిర్వాహకులు. ఈ లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను %%20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు నిర్వాహకులు. మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో 6 జట్లు చొప్పున పాల్గొననున్నాయి. ఒక్కో జట్టు నుంచి 15 మంది చొప్పున మొత్తం 90మంది క్రికెటర్లకు అనుమతినిస్తూ ఐఓసీ నిర్ణయం తీసుకుంది. టీ20 ర్యాంకింగ్స్ లో ఉన్న టాప్-6 జట్లే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. అయితే అమెరికా హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న నేపథ్యంలో వారికి మాత్రం నేరుగా ప్రవేశం దక్కే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. దీని బట్టి, మిగతా ఐదు స్థానాలకు మాత్రం ర్యాంకింగ్స్ లో జట్టు పోటీ పడాలి. ప్రస్తుతం పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ టాప్ 5లో ఉన్నాయి. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, భారత్, దక్షిణాఫ్రికా జట్లు ముందున్నాయి. కానీ 2028 ఒలింపిక్స్ ఇంకా నాలుగేళ్లు సమయం ఉంది కాబట్టి, ఈ ర్యాంకింగ్స్‌లో మార్పులు జరగొచ్చు.ఒలింపిక్స్‌లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్లు ఆడితే, అది క్రికెట్ అభిమానులకు అసలైన మజానిస్తోందన్న సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, వారు టాప్ - 5లో చోటు సంపాదించుకోవడం కోసం గట్టిగానే పోటీ పడాల్సిన అవసరం ఉంటుంది. కాగా, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్ లో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. అయితే మనం పైన చెప్పుకున్న జట్ల ఎంపిక అనేది కేవలం అంచనా మాత్రమే. 2028 ఒలింపిక్స్ నిర్వహించే నాటికి %%20 ర్యాంకింగ్స్‌లో మార్పులు వస్తే జట్ల ఎంపికలో కూడా మళ్లీ మార్పులు రావచ్చు. కాబట్టి ఇవే ఫైనల్ అనేది స్పష్టం చేయలేము. దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలిపింక్స్‌లో మళ్లీ క్రికెట్‌ను నిర్వహించబోతున్నారు. 1900 ఒలింపిక్స్‌లో తొలిసారిగా క్రికెట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో బ్రిటన్, ఫ్రాన్స్ రెండు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. ఇందులో 158 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన బ్రిటన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ఫ్రాన్స్ కాంస్యం అందుకుంది. ఆ తర్వాత కొన్ని అనివార్యకారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి తప్పించారు.

# ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా పంపడమేంటి?




## • టీమిండియా మాజీ క్రికెటర్ కైఫ్ అసహనం

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపించాడాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తప్పు బట్టాడు. ఇది ఏ మాత్రం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇప్పటికే ఇద్దరు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా బయటకు వచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్.. తమ బ్యాటర్ తిలక్ వర్మను రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 23 బంతుల్లో 25 పరుగులే చేసి తీవ్ర తడబడిన తిలక్ వర్మను.. ముంబై ఇండియన్స్ రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించింది. ఇది సరికాదని తీవ్ర విమర్శలు రాగా.. తలకు బంతి తగలడంతోనే అతన్ని బయటకు పంపించామని హార్దిక్ పాండ్యా వివరణ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్ తమ బ్యాటర్ అయిన డెవాన్ కాన్వే(69 నాటౌట్)ను బయటకు రప్పించింది. ఈ రెండు సందర్భాల్లో ఆ జట్లకు ఓటమే ఎదురైంది. తాజాగా ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన మహమ్మద్ కైఫ్.. అసహనంతో ఆయా జట్లు రిటైర్డ్ ఔట్ నిర్ణయాన్ని తీసుకుంటున్నాయని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో రాహుల్ తెవాటియా బ్యాటింగ్‌కు ఇలానే ఫ్రస్టేట్ అయి రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపిస్తే అతను 5 బంతుల్లో 5 సిక్స్‌లు కొట్టి మ్యాచ్ గెలిపించేవాడా? అని కైఫ్ ప్రశ్నించాడు.'అసహనంతో జట్లు రిటైర్డ్ ఆప్షన్ ఉపయోగించుకుంటున్నాయి. ఈ చిట్కా చాలా తక్కువ సందర్భాల్లో ఫలితం ఇస్తోంది. అతి తక్కువ మంది బ్యాటర్లు మాత్రమే తొలి బంతిని సిక్సర్‌గా తరలిస్తారు. చాలా సందర్భాల్లో క్రీజులో పోరాడుతున్న బ్యాటర్లే విజయాలను అందించారు. రాహుల్ తెవాటియా బ్యాటింగ్ గుర్తుందా? అతను ఆఖరి 5 బంతుల్లో 5 సిక్స్‌లు బాది తన జట్టును గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో తొలి 19 బంతుల్లో అతను 8 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ పేర్కొన్నాడు.ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగారు. ఈ రూల్‌ను ఉపయోగించుకున్న తొలి బ్యాటర్‌గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఐపీఎల్ 2022 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన అతను రిటైర్డ్ ఔట్‌గా మైదానం వీడాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో అథర్వ టైడ్, సాయి సుదర్శన్ ఈ రూల్‌ను ఉపయోగించారు. తాజా సీజన్‌లో తిలక్ వర్మ, డెవాన్ కాన్వే రిటైర్డ్ ఔటయ్యారు. ఈ ఐదు సందర్భాల్లో ఈ రూల్‌ను ఉపయోగించిన జట్లకు రెండు సార్లు మాత్రమే విజయం దక్కింది.

# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**● యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ. 25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.

# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

**హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత



ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ. 1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజి నెస్‌కి బాగా హెల్ప్



అవుతుందని సమంతని సెలక్ట్ చే శారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సిరీస్2



వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.





# రవితేజ 'మాస్ జాతర' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్

మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

# కథాబలం లేకుండా కామెడీ..చేయాలనుకున్నారు

**● తికమక పెటించిన జాక్**

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే




చిత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు-న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు- 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు- జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. ప్రథమార్థం పర్వాలేదనిపించినా, ద్వితీయార్థంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656